ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

శుక్రవారం 19-06-2026 పేజీలు : 16

# సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం



- అడ్డుకున్న పోలీసులు
- గన్ పార్కు వద్ద అరెస్టులు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 18 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా,తమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలిస్టులు "ఛలో హైదరాబాద్"కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు.

12 పేజీలో...

# వ్యాపారం మాయాజాలం..?

## లైసెన్స్ ఒకరిది.. లాభాలు మరొకరికి..!

- అధికారుల పర్యవేక్షణ లేదా..? అనుమతుల వ్యాపారమా..?
- లైసెన్స్ నిబంధనల అమలుపై అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు..?
- కాగితాలకే పరిమితమైన తనిఖీలు.. క్షేత్రస్థాయిలో అక్రమాల జోరు
- అనుమతులు మంజూరు చేస్తున్నది ఎవరు..? లబ్ధి పొందుతున్నది ఎవరు..?
- అవగాహన లేని సిబ్బందితో రైతులకు తప్పుడు సూచనలు
- కట్టడి చేయాల్సిన అధికారులే అనుమతులు మంజూరు చేస్తున్నారనే ఆరోపణలు

2 పేజీలో...

# 'జీవో 99'తో నిరుపేదలకు అన్యాయం..!

- బలవంతపు భూసేకరణపై మండిపడ్డ బీఎస్పీ కొల్లాపూర్ ఇన్‌చార్జ్ మునిస్వామి
- నిజంగా అభివృద్ధి చేయాలంటే ప్రభుత్వ భూముల్లో పరిశ్రమలు పెట్టండి
- కొప్పునూరు గ్రామస్తుల పోరాటానికి 'బహుజన్' సంపూర్ణ మద్దతు

13 పేజీలో...



# జహీరాబాద్ త్రివేణివనం ఎకో పార్కును వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం రేవంత్

జహీరాబాద్ జూన్ 18 (విజన్ఆంధ్ర) : జహీరాబాద్ పట్టణ శివారులో జాతీయ రహదారి పక్కన అటవీ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన త్రివేణివనం ఫారెస్ట్ ఎకో పార్కును రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గురువారం హైదరాబాద్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ శెట్కార్ మాట్లాడుతూ... పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వనమహోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తూ పచ్చని తెలంగాణ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జహీరాబాద్ ప్రాంతం నిమ్జ్ ద్వారా పారిశ్రామిక స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందుతోందని, భారీ పరిశ్రమలతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. 208 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన త్రివేణివనం ఎకో పార్కులో హైదరాబాద్ కేబీఆర్ పార్కు తరహా సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడించారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ చెట్లు, అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జాయిన్ మాట్లాడుతూ... పార్కులో సైక్లింగ్ సహా పలు ప్రత్యేక



సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు పెద్ద సంఖ్యలో సందర్శించాలని సూచించారు. ఎమ్మెల్యే కె.మాణిక్ రావు మాట్లాడుతూ... త్రివేణివనం జహీరాబాద్ ప్రజలకు గొప్ప వరమని పేర్కొన్నారు. అనంతరం అతిథులు వనమహోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించి, సఫారీ వాహనంలో ఎకో పార్కును సందర్శించి మొక్కలు నాటారు. అలాగే సైక్లింగ్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజం, మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనిస్, జిల్లా అటవీ అధికారి ప్రసాద్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం -మంత్రి పొన్నం ప్రభాకర్

జూన్ 21 వ తేదీన నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం అందించాలని ప్రభుత్వం నిర్ణయం


నీట్ రాసే విద్యార్థులకు హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందించాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి ఆదేశాలు..

# గ్రామాలాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ముధోల్:18జూన్:విజన్ ఆంధ్ర : గ్రామాలాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం మండలంలోని విట్టోలి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై సర్పంచ్ కాలేవార్ రుచిత దిగంబర్ చేతుల మీద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామ ప్రజల పరిపాలన,సౌకర్యార్థం, పరిపాలన సేవలు మరింత పెంచేందుకు నూతన భవనాలు ప్రారంభిస్తుందన్నారు. అనంతరం పేదల సహకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం కావడంతో ఎమ్మెల్యే రామారావు పటేల్ సర్పంచ్ రుచిత- దిగంబర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్, ఎంపీవో భోగ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి రాజు, తరోడ మాజీ సర్పంచ్ శ్వేత రవి కిరణ్ గౌడ్ తో పాటు వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో డీడీగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ ప్రసాద్



టేకులపల్లి, జూన్ 18 (విజన్ ఆంధ్ర) : కరకగూడెం నుండి పదోన్నతిపై టేకులపల్లి మండలానికి బదిలీ అయిన కృష్ణ ప్రసాద్ బుధవారం టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయంలో డీడీ (డిప్యూటీ తహసీల్దార్/డీడీ)గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రెవెన్యూ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తానని కృష్ణ ప్రసాద్ తెలిపారు. ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రమోషన్‌పై టేకులపల్లికి వచ్చిన కృష్ణ ప్రసాద్‌కు సహోద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

# అక్రమ నిర్బంధాలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు

- నిరుద్యోగులకు అండగా పోరాటం చేస్తున్న బిఆర్ఎస్వి నాయకులను రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేయడాన్ని ఖండిద్దాం..
- బిఆర్ఎస్వి నందిగామ మండల అధ్యక్షుడు తుప్పుడు నర్సింహ.
- నందిగామలో బిఆర్ఎస్వి నాయకులను గృహ నిర్బంధం చేసిన పోలీసులు.



నందిగామ:జూన్ 18(విజన్ ఆంధ్ర న్యూస్) : అక్రమ నిర్బంధాలతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని,నిరుద్యోగులకు అండగా పోరాటం చేస్తున్న బిఆర్ఎస్వి నాయకులను రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులను ఖండిస్తామని నందిగామ బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు తుప్పుడు నర్సింహ అన్నారు.రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీలపై గురువారం నిరుద్యోగులు 5 వేలు వద్దు,20 వేలు ముద్దు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిముందు బిఆర్ఎస్వి నిరసనకు పిలుపునిచ్చిన నేపథ్యంలో నందిగామ మండల కేంద్రంలోని బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు తుప్పుడు నర్సింహ,బిఆర్ఎస్ నందిగామ గ్రామ అధ్యక్షుడు ఎర్రగారి స్వామి లతోపాటు పలువురు బిఆర్ఎస్వి నాయకులను పోలీసులు తెల్లవారు జామున గృహనిర్భంధం చేశారు. ఈ సందర్భంగా తుప్పుడు నర్సింహ మాట్లాడుతూ ఒకవైపు పోలీసు ఉన్నతాధికారులే స్వయంగా 19 వేల పోస్టులు ఖాళీలున్నాయని చెబుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం 5 వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తావనడాన్ని నిరసిస్తున్న యావత్తు నిరుద్యోగులకు మద్దతుగా బిఆర్ఎస్వి నిలిచిందన్నారు. ఈ ప్రజాస్వామ్యంలో నిరసన,ప్రాథమిక హక్కుల్లో ఒక భాగమని,రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థులను, నిరుద్యోగులను,ప్రశ్నించే గొంతుకలను, నిరసనకారులను అణగదొక్కుతూ నిర్బంధిస్తూనే ఉన్నడని విమర్శించారు. అధికారముందని ఎన్ని అక్రమ నిర్బంధాలు చేసిన ఒక్క నియామకం కూడా చేయడం చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపైన పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు.

# వ్యాపారం మాయాజాలం..? లైసెన్స్ ఒకరిది.. లాభాలు మరొకరికి..!




టేకులపల్లి, జూన్ 18(విజన్ ఆంధ్ర) : 1/70 ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల హక్కులను పరిరక్షించేందుకు అమల్లో ఉన్న చట్టాలను కొందరు వ్యాపారులు బేఖాతరు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టేకులపల్లి మండలంలో ఫెర్టిలైజర్ దుకాణాల నిర్వహణలో అనేక అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఒకరి పేరుతో లైసెన్స్ తీసుకొని, మరో వ్యక్తి వ్యాపారం నిర్వహిస్తున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

ఫెర్టిలైజర్, పురుగుమందుల విక్రయాలకు సంబంధించి నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వ్యక్తులు మాత్రమే రైతులకు సలహాలు ఇవ్వాలి. అయితే కొన్ని దుకాణాల్లో వ్యవసాయంపై కనీస అవగాహన కూడా లేని సిబ్బందిని నియమించి, రైతులకు మందులు, ఎరువుల వినియోగంపై సూచనలు ఇస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, పంటలు కూడా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1/70 ఏజెన్సీ చట్టం ప్రకారం గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల ప్రయోజనాలను కాపాడాల్సి ఉండగా, కొన్ని చోట్ల నిబంధనలకు విరుద్ధంగా లైసెన్సులు మంజూరవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గిరిజనుల పేర్లను ఉపయోగించి అన్యులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ వ్యవహారంలో సంబంధిత శాఖ అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

స్థానిక రైతులు, గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ, లైసెన్స్ పొందిన వ్యక్తి స్వయంగా దుకాణం నిర్వహిస్తున్నాడా లేదా అనే అంశంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఫెర్టిలైజర్ షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది అర్హతలు, విక్రయాల రికార్డులు, లైసెన్స్ నిబంధనల అమలుపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

అధికారులు వెంటనే స్పందించి అక్రమాలపై చర్యలు తీసుకోకపోతే, రైతులు మరియు గిరిజన సంఘాలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్థానిక నాయకులు హెచ్చరిస్తున్నారు. 1/70 ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టాల అమలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, వాస్తవ స్థాయిలో కూడా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

### లైసెన్స్ ఒకరిది.. లాభాలు మరొకరికి..!

నిబంధనల ప్రకారం లైసెన్స్ పొందిన వ్యక్తే దుకాణం నిర్వహించాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. లైసెన్స్ హోల్డర్లు పేరుకే ఉండి, అసలు వ్యాపారం మరొకరు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు ఇవ్వాల్సిన చోట, వ్యవసాయంపై అవగాహన లేని సిబ్బంది మందులు, ఎరువులు సూచించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల పర్యవేక్షణ లేదా..? అనుమతుల వ్యాపారమా..?

ఇలాంటి అక్రమాలు బహిరంగంగానే సాగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. దుకాణాల నిర్వహణ, సిబ్బంది అర్హతలు, విక్రయాల రికార్డులపై క్రమం తప్పకుండా తనిఖీలు జరగాల్సి ఉండగా, అవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయనే విమర్శలు ఉన్నాయి. కొందరు అధికారుల అండదండలతోనే నిబంధనలకు విరుద్ధంగా లైసెన్సులు మంజూరవుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 1/70 ఏజెన్సీ ప్రాంతాల్లో ఫెర్టిలైజర్, పురుగుమందుల దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని రైతులు, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని, గిరిజనుల హక్కులను పరిరక్షించాలని కోరుతున్నారు. లేదంటే రైతులు, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

### 1/70 ప్రాంతాల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి: ధరావత్ కృష్ణ

1/70 ఏజెన్సీ ప్రాంతాల్లో ఫెర్టిలైజర్, పురుగుమందుల దుకాణాల్లో జరుగుతున్న అక్రమాలపై సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ధరావత్ కృష్ణ డిమాండ్ చేశారు. గిరిజనుల పేర్లతో లైసెన్సులు తీసుకుని అన్యులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. రైతులకు తప్పుడు సలహాలు ఇచ్చి నష్టాలకు గురిచేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. 1/70 చట్టాన్ని కచ్చితంగా అమలు చేసి గిరిజనుల హక్కులను పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# విద్య భవిష్యత్తుకు బంగారు బాట

పెద్ద శంకరంపేట్, జూన్ 18: విజన్ ఆంధ్ర : విద్య భవిష్యత్తుకు బంగారు బాట అని, ప్రతి చిన్నారి ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యనే ప్రధాన ఆయుధమని అక్షరాభ్యాసం కార్యక్రమంలో మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల లో చిన్నారులకు అక్షరాలు దిద్దించి విద్యాభ్యాసాన్ని సర్పంచ్ రాజేశ్వరి, ప్రారంభించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. డిఆర్పిఓ యాదయ్య, ఎంపీడీవో క్రాంతి కుమార్, ఎంపీ ఓ జాకీర్ హుస్సేన్,చిన్నారులు ఆశీర్వదించారు. గ్రామ కార్యదర్శి సప్న, ఉపాధ్యాయులు సుష్మ, ఆనంద్, అంగన్వాడి సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికి వెలుగులు అందించిన అంతయ్య

**- ఇక్కరెడ్డి గూడలో 17వ నేత్రదానం.. సేవాభావానికి గ్రామస్తుల ప్రశంసలు**

**- మరణానంతరం కూడా ఆదర్శంగా నిలిచిన గ్రామ పెద్ద**



చేవెళ్ల, జూన్ 18 (విజన్ ఆంధ్ర ): నేత్రదానం మహాదానం.. ఒకరి నిర్ణయం ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపగలదు అని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. చేవెళ్ల మండలంలోని ఇక్కరెడ్డిగూడ గ్రామానికి చెందిన బస్తేపురం అంతయ్య మరణానంతరం తన కళ్లను దానం చేయడం ద్వారా మరోసారి మానవతా విలువలను చాటారని వారు వివరించారు. ఇక్కరెడ్డిగూడ గ్రామానికి చెందిన బస్తేపురం అంతయ్య (65) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. జీవించి ఉన్నప్పుడే 2015లో నేత్రదానం చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేసిన ఆయన కోరికను కుటుంబ సభ్యులు గురువారం నెరవేర్చారు. అంతయ్య కుమారులు బస్తేపురం శ్రీనివాస్, ఎల్.వి. ప్రసాద్ నేత్రదాన బృందాన్ని సంప్రదించగా, వైద్య సిబ్బంది గ్రామానికి చేరుకుని నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా అంతయ్య కుటుంబ సభ్యుల సేవా దృక్పథాన్ని గ్రామస్తులు అభినందించారు. ఒక వ్యక్తి నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు దృష్టి లోపం ఉన్నవారికి వెలుగు ప్రసాదించే అవకాశం లభిస్తుందని వైద్య సిబ్బంది తెలిపారు. మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడాలనే అంతయ్య ఆలోచన అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇది ఇక్కరెడ్డిగూడ గ్రామంలో నమోదైన 17వ నేత్రదానమని స్థానికులు వెల్లడించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ నేత్రదానం పట్ల సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని వారు కోరారు.

# ప్రభుత్వ దవాఖానాల్లో నాణ్యమైన వైద్యం అందించాలి

**- సంగారెడ్డి డీఎంహెచ్‌వో లలితాదేవి ఆకస్మికంగా తనిఖీ**



చౌటకూర్ జూన్ 18 (విజన్ ఆంధ్ర ):– వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో) లలితాదేవి ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని వైద్య సిబ్బందికి సూచించారు. పుల్కల్ మండల కేంద్రంలోని పుల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగుల రికార్డులు, ఔషధాల నిల్వలు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం ఇటీవల నిర్మించిన నూతన పీహెచ్‌సీ భవనాన్ని సందర్శించి అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపర్చేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో లలితాదేవి మాట్లాడుతూ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పుల్కల్‌లో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించడం వైద్యాధికారులు, సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని సానుభూతితో పలకరించి, అవసరమైన చికిత్సను సమయానికి అందించాలని సూచించారు. ఔషధాల కొరత లేకుండా ఎప్పటికప్పుడు నిల్వలను పరిశీలిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం గొంగ్లూరు ఆరోగ్య ఉపకేంద్రాన్ని సందర్శించిన ఆమె అక్కడ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలు, టీకాల కార్యక్రమం అమలును పరిశీలించారు. తల్లి–శిశు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలలో డాక్టర్ శ్వేత, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతను పెంపొందించేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ప్రశ్నలకు సమాధానం చెప్పలేక వ్యక్తిగత హేళనలా..?

**- వ్యక్తిగత హేళనలు మానాలి.. ప్రజా సమస్యలపై సమాధానం చెప్పాలి.**

**- బహుజన మేధావిపై సీఎంవ్యాఖ్యలు అత్యంత హేయం తక్షణమే క్షమాపణ చెప్పాలి.శ్రీశైలం స్వేరో**



షాద్ నగర్, విజన్ ఆంధ్రా జూన్ 17: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ఐపీఎస్ అధికారి, బహుజన మేధావి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌పై చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని స్వేరో శ్రీశైలం అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రభుత్వ విధానాలను, అవినీతి ఆరోపణలను ప్రశ్నిస్తే వాటికి ఆధారాలతో సమాధానం చెప్పాల్సిందే తప్ప, వ్యక్తిగతంగా దూషించడం, శారీరక రూపాన్ని హేళన చేయడం ముఖ్యమంత్రి పదవికి ఏమాత్రం తగదని మండిపడ్డారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రభుత్వంపై లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, వ్యక్తిగత విమర్శలకు దిగడం అధికార అహంకారానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఒక వ్యక్తి గుండు చేయించుకోవడాన్ని కూడా రాజకీయ విమర్శల స్థాయికి తీసుకురావడం ప్రజాస్వామ్య విలువలను అవమానపరచడమేనని అన్నారు. లక్షలాది మంది పేద, బహుజన విద్యార్థుల జీవితాల్లో విద్యా వెలుగులు నింపిన విద్యావేత్తగా, దేశానికి సేవలందించిన మాజీ ఐపీఎస్ అధికారిగా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు సమాజంలో ప్రత్యేక గౌరవం ఉందని భూక్య జంపన్న గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిపై ముఖ్యమంత్రి స్థాయి నాయకుడు అసభ్యకరంగా మాట్లాడటం అత్యంత బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ టెండర్లలో అవినీతి జరగలేదని భావిస్తే ప్రజల ముందు అన్ని లెక్కలు, ఆధారాలు ఉంచాలని, కానీ ప్రశ్నించిన వారిపై వ్యక్తిగత దాడులు చేయడం ద్వారా ప్రభుత్వం తన బలహీనతను బయటపెడుతోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలను విమర్శలతోనే ఎదుర్కోవాలని, వ్యక్తిగత హేళనలు చేయడం నాయకత్వ లక్షణం కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారికి, అలాగే ఆయనను గౌరవించే కోట్లాది మంది బహుజన సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని స్వేరో శ్రీశైలం డిమాండ్ చేశారు.

# కేశంపేట్ పీఎస్‌ను తనిఖీ చేసిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి

**- ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని పోలీసు సిబ్బందికి ఆదేశం**

షాద్ నగర్, విజన్ ఆంధ్రా జూన్ 18 : ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ గురువారం కేశంపేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతల పరిస్థితి, నేరాల నియంత్రణ చర్యలు, పరిశుభ్రత తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమైన కమిషనర్ తరుణ్ జోషి ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు గ్రామస్థాయిలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, నాణ్యమైన సేవలు అందించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో షాద్‌నగర్ డీసీపీ చి. శిరీష, ఏసీపీ లక్ష్మీనారాయణ, కేశంపేట్ ఎస్‌హెచ్‌వో నరహరి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## కేశంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిటీ పోలీస్ కమిషనార్ డాక్టర్ తరుణ్ జ్యోషి పెండింగ్‌లో ఉన్న కేసులన్నీ వెంటనే పరిష్కరించాలని అదేశం

### పోలీసులను మరింత పటిష్టం చేయాలని సూచించారు.

హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జ్యోషి గురువారం కేశంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. కేశంపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అయన అన్ని విషయాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం రికార్డు నిర్వహణ పెండింగ్ కేసులా పై ఆరా తీశారు పోలీసులకు దిశ నిర్దేశం ఈ సందర్భంగా పోలీస్ అధికారులతో కమిషనర్ సమావేశమయ్యారు. ప్రధానంగా పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజల పట్లా మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. సైబర్ నేరాలు రక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కాలంతో పాటు పెరుగుతున్న సైబర్ నేరల వ్యవహారాలు ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కమిషనర్ పేర్కొన్నారు. మహిళలు పిల్లల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్థాయిలో కమ్యూనిటీ

## పరిశుభ్రమైన చేవెళ్ల నిర్మాణానికి అందరి సహకారం కావాలి

### - కమిషనర్ యాదగిరి

చేవెళ్ల, జూన్ 18 (విజన్ ఆంధ్ర) : వర్షాకాలంలో ప్రజల ఆరోగ్య రక్షణకు పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్టం చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు సహకరించాలని చేవెళ్ల పురపాలక కమిషనర్ బి. యాదగిరి అన్నారు. గురువారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి రహదారుల శుభ్రతతో పాటు కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. పరిశుభ్రమైన చేవెళ్ల నిర్మాణానికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో డ్రైనేజీలు, మురుగు కాలువల్లో పూడికతీత పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి గుడ్డ సంచుల వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటే దోమల ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని వివరించారు. తాగునీటిని వృథా చేయకుండా సంరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. వర్షాకాలంలో కలుషిత నీటి ప్రభావం నుంచి రక్షణ కోసం నీటిని కాచి చల్లార్చిన తర్వాతే తాగాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## బద్రిగూడెం అంగన్‌వాడి భవన నిర్మాణంలో జాప్యం

### చిన్నారుల ఇబ్బందులు.

### - కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆవేదన

### - ఒకటి గదిలో, వంట సామాను, ఆట కార్యక్రమాల సామాన్లు, మరియు రికార్డుల స్థలాలు



చౌటకూర్ జూన్ 18 (విజన్ ఆంధ్ర) :– మండల పరిధిలోని బద్రిగూడెం గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం గత పదేళ్లుగా తగిన సౌకర్యాలు లేకుండా కొనసాగుతోంది. ప్రస్తుతం అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులు ఒకే గదిలో ఉండగా, అదే ప్రదేశంలో వంట సామగ్రి, ఆటబొమ్మలు, పుస్తకాలు, టేబుళ్లు తదితర వస్తువులు ఉంచడం వల్ల ఇరుకైన పరిస్థితుల్లో విద్యా, పోషకాహార కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తోంది.

గ్రామంలో అంగన్‌వాడి కోసం నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ, గత ఆరు నెలలుగా పనులు పూర్తిగా నిలిచిపోయాయి. భవనానికి స్లాబ్ వేసిన తర్వాత నిర్మాణం ముందుకు సాగకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే పనులు ఆలస్యమవుతున్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం అంగన్‌వాడి కేంద్రం రేకుల షెడ్లో నడుస్తుండటంతో ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉక్కపోత, వేడి కారణంగా పిల్లలను అంగన్‌వాడికి పంపించేందుకు తల్లిదండ్రులు వెనుకంజ వేస్తున్నారు. చిన్నారుల ఆరోగ్యం, భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు నూతన భవనం త్వరగా పూర్తయితేనే పిల్లలను సౌకర్యవంతమైన వాతావరణంలో అంగన్‌వాడికి పంపించగలమని చెబుతున్నారు.అంగన్‌వాడి భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నిలిచిపోయిన పనులను వెంటనే పునఃప్రారంభించి, నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణ పనులు నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.

## యువత చెడు వ్యసనాలకు లోనూ కావద్దు



బోథ్. జూన్ 18. (విజన్ ఆంధ్ర) : యువత చెడు వ్యసనాలకు గురికావద్దని జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ సతీష్ అన్నారు. గురువారం బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు వాగ్దేవి జూనియర్ కళాశాల లో విద్యార్థులకు డ్రగ్స్ అబ్యూస్ పై జిల్లా బాలల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వ్యసనాలకు బానిసయి జీవితాన్ని పాడుచేసుకోవద్దని అన్నారు. తాత్కాలిక ఆనందం కోసం జీవితాన్ని బలిచేయవద్దని విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధ పెంచుకొని జీవితంలో ముందుకు వెళ్లి వారి కుటుంబానికి దేశానికి మంచి పేరు తేవాలని తెలిపారు. అనంతరం మాసం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మాసం అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు ప్రలోభాలకు లోనూ కాకుండా ఉండి జీవితంలో మంచిగా స్థిరపడాలని తెలిపారు. వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మత్తుపదార్థల నిర్మూలనకు యువత చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. వక్తలు మత్తుపదార్థల వల్ల కలిగే అనర్థాలను మరియు వాటిని నిర్మూలించటంలో విద్యార్థుల పాత్రపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ నాందేవ్ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నాగేష్ అధ్యాపకులు లక్ష్మణ్, వాగ్దేవి కాలేజ్ ప్రిన్సిపల్ రాజనాల శ్రీనివాస్, అధ్యాపకులు పోశెట్టి, కార్తిక్, హరీష్, సురేష్, మల్లిక , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పరగూడెం అంగన్‌వాడీ భవన నిర్మాణంలో జాప్యం

### - ఆరు నెలలుగా నత్తనడకన పనులు..

### - గ్రామస్తుల ఆవేదన

### - కాంట్రాక్టర్లపై ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం



చౌటకూర్, జూన్ 18 (విజన్ ఆంధ్ర ): చౌటకూర్ మండలం పరిధిలోని ఉప్పరగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవన పనులు ఆరు నెలలుగా నత్తనడకన సాగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో పురోగతి కనిపించకపోవడంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన సేవలు ఇబ్బందులకు గురవుతున్నాయని వారు తెలిపారు.

మండలంలోని ఇతర గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులు పూర్తయి ప్రారంభోత్సవాలకు సిద్ధమవుతున్నప్పటికీ, ఉప్పరగూడెం గ్రామంలో మాత్రం పనులు ఇంకా అసంపూర్తిగానే ఉండటం పట్ల గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే పనులు ఆలస్యమవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం లేకపోవడంతో చిన్నారులకు సరైన వసతులు అందడం లేదని, తాత్కాలిక ఏర్పాట్ల మధ్య కార్యకలాపాలు నిర్వహించాల్సి వస్తోందని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ పనులను వేగవంతం చేసి భవనాన్ని త్వరగా పూర్తి చేయించాలని వారు డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని, లేకపోతే గ్రామస్తులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉప్పరగూడెం అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. లేనిచో అధికారులు వెంటనే స్పందించి పనులు పూర్తి చేయకపోతే గ్రామస్తులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# లికేటీఆర్ తీరు మార్చుకో లేకుంటే తగిన బుద్ధి చెబుతాం..

## - కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు

నేలకొండపల్లి జూన్ 18 (విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర మంత్రులు పై కేటీఆర్ తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ....ఆయన మాట్లాడుతూ.... పదేళ్లలో ఏనాడు కూడా ఒక్క ఇల్లు కూడా కట్టివలేని అసమర్థ టీఆర్ఎస్ అన్నారు. కాంగ్రెస్ అధికారంకు వచ్చిన తర్వాత లక్షల ఇల్లు కట్టిస్తుంటే తట్టుకోలేక అసత్య ప్రచారం చేస్తుందని ఆరోపించారు. కేటీఆర్ వ్యాఖ్యలు ప్రజలు చీదరించుకునే విధంగా ఉన్నాయన్నరు..ముగ్గురు మంత్రులు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. అభివృద్ధిపై కేటీఆర్ కి చిత్త శుద్ధి ఉంటే గ్రామాల్లో బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ఇదే ధోరణి అవలంబిస్తే వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా రాదని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు కళ్ళుండి చూడలేని కబోదిలేక మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ నిధిలే కాకుండా తన సొంతంగా ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలుస్తున్నారని అన్నారు. ఇకనైనా కేటీఆర్ తప్పుడు ప్రచారం మానుకోని రాష్ట్ర ప్రజలకు మంచి జరిగేలా కోరుకోవాలని అలాంటి బుద్ధిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నాం

## - ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, జూన్ 18 (విజన్ ఆంధ్ర) : అర్హులైన ప్రతి పేద కుటుంబం సొంతింటితో ఆత్మగౌరవంగా జీవించాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పామెన గ్రామంలో ఎం. రాజేందర్, బి. మణెమ్మలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల గృహ స్వప్నాలు సాకారమవుతున్నాయని తెలిపారు. సమాజంలోని బలహీన వర్గాలకు స్థిరమైన నివాస వసతి కల్పించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అనంతరం నూతన గృహ యజమానులు ఎం. రాజేందర్, బి. మణెమ్మలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, దావల్గారి గోపాల్ రెడ్డి, చేవెళ్ల ముడిమ్యాల్ సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ సర్పంచులు జనార్ధన్ రెడ్డి, పడాల ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, నాయకులు నడిమొల్ల శంకర్, మద్దెల చింటూ, జి. రవీందర్, బేగరి విజయ్, కరుణాకర్ రెడ్డి, ఎర్ర గోపాల్, అబ్దుల్ గనీ, బూర్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరా మెరుగుపరచకపోతే సబ్‌స్టేషన్ ముట్టడిస్తాం

## - అత్తెల్లి అనంత్ రెడ్డి



చేవెళ్ల, జూన్ 18 (విజన్ ఆంధ్ర): చేవెళ్లలో విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి నిరంతరాయ సరఫరా అందించాలని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ అంతరాయాలపై అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. గురువారం ఆయన 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వారం రోజుల క్రితం విద్యుత్ శాఖ ఏడీఈకి వినతిపత్రం సమర్పించి సమస్యలను వివరించినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన కనిపించలేదన్నారు. ప్రతిరోజూ గంటల తరబడి సరఫరా నిలిచిపోవడంతో గృహాలు, వ్యాపార సంస్థలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. స్థానికులు వాట్సాప్ గ్రూపులు, సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం ఫిర్యాదులు చేస్తున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. చేవెళ్ల ప్రాంతంలో నాణ్యమైన విద్యుత్ సేవలు అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారులు స్వయంగా జోక్యం చేసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ప్రజల సహనాన్ని పరీక్షించే పరిస్థితులు ఇక కొనసాగకూడదని హెచ్చరించారు. డిమాండ్లను పట్టించుకోని పక్షంలో విద్యుత్ శాఖ కార్యాలయంతో పాటు సబ్‌స్టేషన్‌ను ముట్టడించే కార్యక్రమాన్ని చేపడతామని అనంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ప్రత్యేకాధికారి



ముధోల్:18జూన్:విజన్ ఆంధ్ర : ముధోల్ నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యాలయాన్ని డిఎల్పిఓ, మండల ప్రత్యేక అధికారి బి .లక్ష్మణ్ గురువారం సందర్శించారు. పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు.వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. వంటగదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణ,వసతి గృహాల పరిసరాలను ఆహ్లాదకరంగా ఉంచాలన్నారు. గ్రామంలో తిరుగుతున్న చెత్త వాహనాలను రోజువారీగా వసతి గృహాల వద్దకు తీసుకెళ్లి చెత్తను సేకరించాలని ఈవో అన్వర్ అలీ ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని స్పెషల్ ఆఫీసర్ ఫరత్ బేగం కు తెలియజేశారు. ఈయన వెంట ఎంపీడీవో లవ కుమార్, ఎంపీ ఓ శివ కుమార్, ఈవో అన్వర్ ఆలీ ఉన్నారు.



# కిష్టాపూర్ లో కేజీబీవీ అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బొజ్జు

జన్నారం, జూన్ 18, (విజన్ ఆంధ్ర) : మండలంలోని కిష్టాపూర్ లో బోనాల కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ప్రత్యేక పూజలు నిర్వహించిన, అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్నరు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు, లబ్ధిదారులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. అనంతరం కేజీబీవీ స్కూల్ లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బొజ్జు. త్వరితీగతిన నాణ్యతతో నిర్మించాలని కాంట్రాక్టర్ను సూచించారు. నిర్మాణంలో ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులది కేజీబీవీ సిబ్బందిది అన్నారు. అనంతరం విద్యార్థులకు రగ్గులు, బుక్స్ పంపిణీ చేశారు.

# బెస్ట్ అవలేబుల్ స్కీమ్ పథకం క్రింద 1 వ మరియు 5వ తరగతి కొరకు లక్కీ డ్రా

భూపాలపల్లి జిల్లా జూన్ 18 (విజన్ ఆంధ్ర) 2026-27 సంవత్సరమునకు గాను బెస్ట్ అవైలబల్ స్కూల్స్ స్కీం పథకం క్రింద 1వ తరగతి మరియు 5వ తరగతి లో ప్రవేశము కల్పించుటకు గాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు 1వ తరగతికి (41) సీట్లు మరియు 5వ తరగతికి(43) కేటాయించిన సీట్లు గాను తేదీ: 19.06.2026న మధ్యానం 2.00 గంటలకు మీటింగ్ హాల్, కలెక్టరేట్ జయశంకర్ భూపాలపల్లి నందు బెస్ట్ అవైలబల్ స్కూల్స్ స్కీం లక్కీ డ్రా నిర్వహించబడును, కావున సంబంధిత విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనగలరని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధికారి ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగినది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వైరా ఎమ్మెల్యే

కారేపల్లి,జూన్18(విజన్ ఆంధ్ర) : సింగరేణి మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండ్ల జగన్నాథం-స్వరూపా దంపతుల కుమారుడు ఉపేందర్-సౌజన్య వివాహ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఖమ్మం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరీ రాంబాబు,మాజీ జెడ్పిటిసి దేవ్ల నాయక్,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ ప్రతాప్,సర్పంచ్ బాణోత్ హిరాలాల్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగండ్ల జగన్,పెద్దబోయిన ఉమాశంకర్,మూడ్ కిషోర్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఏఐ కృత్రిమ మేధలో ప్రత్యేక శిక్షణ



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 17 : రాష్ట్ర ఉన్నత విద్య కమీషనర్ హైదరాబాద్ సౌజన్యంతో జెఎన్టియు సాంకేతిక విశ్వవిద్యాలయం సహకారంతో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంపిక చేసిన విద్యార్థులకు కృత్రిమ మేధ ఏఐ మరియు డిజిటల్ లెర్నింగ్ పైన రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని గురువారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ అన్న,అక్క మెంటార్ షిప్ కార్యక్రమం ద్వారా ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తమ కళాశాల విద్యార్థులు కృత్రిమ మేధా మరియు డిజిటల్ లెర్నింగ్ పైన అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణా కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ఏఐ మాస్టర్ ట్రైనర్ ప్రొఫెసర్ జయశ్రీ కృత్రిమ మేధ మరియు కోడింగ్ పైన కోడింగ్ పైన విద్యార్థులకు శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమానికి నోడల్ ఆఫీసర్లుగా రాజ్యలక్ష్మి డాక్టర్ వి చంద్రమౌళి మరియు శ్రీనివాస్ వ్యవహరించారు. ఆరు నుండి పది తరగతి చదువుతున్న విద్యార్థులకు బోధన చేయడం ద్వారా మా విద్యార్థులు విద్యార్థులు సామాజిక సేవలో భాగస్వాములు అవుతారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనిల్ కుమార్, బాలరాజు, నయనా దేవి, ఫాతిమా సుధామాధురి కుమారస్వామి లక్ష్మీ, రమేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## జర్నలిస్ట్ ల అరెస్ట్ అప్రజాస్వామ్యం

## సిద్దిపేట తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ

హుస్నాబాద్ జూన్ 18 : ప్రజాస్వామ్యంలో ప్రజల నిరసన, ఆందోళన, సమ్మె హక్కులు అత్యంత ప్రాథమికమైనవి. వాటిని నియంత్రించవచ్చు కానీ నిర్మూలించలేరని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ అన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ లో మాట్లాడుతూ గురువారం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని శాంతియుతంగా గన్ పార్క్ వద్ద నిరసన తెలుపుతున్న జర్నలిస్టులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి స్టేషన్లకు తరలించడం అప్రజాస్వామ్యం అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరసనోద్యమాలపై అధ్యయనం చేసి వాటి నివారణకు చర్యలు చేపట్టాలనే ఆలోచన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పోకడలు విమర్శలకు తావిస్తుంది.
స్వాతంత్ర్యం తర్వాత కార్మిక హక్కులు, భూపరిమితి చట్టాలు, ఆదివాసీ హక్కులు వంటి అనేక ప్రజా ప్రయోజన చట్టాలు ప్రజా ఉద్యమాల ఫలితంగానే వచ్చాయి. ఇటీవల రైతు ఉద్యమం, మహిళా హక్కుల పోరాటాలు కూడా ప్రభుత్వాలను నిర్ణయాలు మార్చుకునేలా చేశాయి. ప్రజల స్వరాన్ని అణచివేయడం, నిరసనలను దేశ భద్రత సమస్యగా చిత్రీకరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. నిరసన హక్కు లేకుండా ప్రజాస్వామ్యం అర్థం కోల్పోతుంది. ప్రజల గొంతుకను



మూయించడం కాదు,వారి సమస్యలను వినడం, పరిష్కరించడం ప్రభుత్వాల బాధ్యత. నిరసన ప్రజాస్వామ్యానికి శ్వాస. దాన్ని నేరంగా చూస్తే ప్రజాస్వామ్యం పతనమవుతుంది. ఇప్పటికైనా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క జర్నలిస్టుకు పెన్షన్ ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్లో 100 కోట్లు కేటాయించాలని ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాలని,అర్హులైన జర్నలిస్టులకు అక్రడిడెషన్ కార్డులు,ఇంటి స్థలంతో పాటు ఇండ్లు మంజూరు చేయాలని, ప్రవేట్ పాఠశాలల్లో వంద శాతం ఫీజు రాయితీ కల్పించాలని జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# వేడెక్కనున్న మధిర రాజకీయం

**- 22న మధిరలో కేటీఆర్ పర్యటన**

**- 26 న చింతకానికి సీఎం రేవంత్ రెడ్డి**

మధిర,జూన్18(విజన్ ఆంధ్ర)నైరుతి రుతుపవనాలు వచ్చి వాతావరణం చల్లబడుతున్న తరుణంలో రాజకీయంగా మధిర నియోజకవర్గం ఒక్కసారిగా వేడెక్కనుంది. ఈనెల 26న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం పరిధిలోని చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి రానున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అదే రోజు రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని చెబుతున్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోవడంతో ప్రభుత్వంపై రోజురోజుకీ వ్యతిరేకత పెరుగుతుందని ప్రతిపక్ష నేతలు ఆరోపణ చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధిర నియోజకవర్గంలో పర్యటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇదిలా ఉండగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ ఈనెల 22న మధిరకి రానున్నారని బిఆర్ఎస్ శ్రేణులు చెబుతున్నారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి ప్రాథనిత్యం వహిస్తున్న పాలేరులో నిన్ను జరిగిన సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



పై కేటీఆర్ భారీ స్థాయిలో విమర్శల వర్షం కురిపించారు. అధికారంలోకొస్తే 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఆ గ్యారెంటీ కార్డును భద్రంగా దాచుకోవాలని గతంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పిన మాటలను వీడియో ద్వారా మధిర ప్రజలకు చెప్పి ఎక్కడ 6 గ్యారంటీలను అమలు చేస్తున్నారో డిప్యూటీ సీఎం జవాబు చెప్పాలని మధిర సభలో ప్రశ్నించేందుకు కేటీఆర్ ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. మొత్తం మీద అటు సీఎం రేవంత్ రెడ్డి ఇటు కేటీఆర్ రాకతో మధిర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కనుంది.

## ఖరీఫ్ సాగు చేసే రైతన్నలకు

# యూరియా అన్ లైన్ బుకింగ్ కష్టాలు

## ప్రభుత్వం అన్ లైన్ విధానం తక్షణమే తొలగించాలి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ విజ్ఞప్తి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర జూన్ 17 : ఖరీఫ్ సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వ ఆన్ లైన్ విధానం ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవడం 48 గంటల లోపే యూరియా బస్తాలు తీసుకోవాలని తెలియక పోవడం వల్ల యూరియా బస్తాల కొసం రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయం మీద ఆధారపడిన రైతులకు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం అన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకునే విధానం తెలియక పోవడంతో యూరియా బస్తాలు బుకింగ్ సరిగ్గా అవ్వక పోగా పైగా రైతులకు ఎకరాకు 2 బస్తాల యూరియా ఇవ్వడం వల్ల రైతులు అష్ట కష్టాలు పడుతున్నాందున ఎకరాకు 3 బస్తాల యూరియా ఇచ్చి అన్ లైన్ విధానం రద్దు చేసేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే రైతులకు గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డిని గడిపె మల్లేశ్ విజ్ఞప్తి చేశారు.

## పలువురి మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి జిల్లా జూన్ 18(విజన్ ఆంధ్ర ) : నియోజకవర్గంలోని బుద్ధారం,భీష్మ నగర్ తండా, నిజాంపల్లి గ్రామాలలో వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించి,వారి చిత్రపటాలకు పూలు చల్లి నివాళులు అర్పించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతి చెందిన వారు చెలుమల్ల భాగ్యమ్మ (బుద్ధారం) బానోతు రాందాని (భీష్మ నగర్ తండా) సందెల దేవేందర్ (నిజాంపల్లి) ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట ఆయా మండలాల స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**- మాదారం బిక్యాతండా పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం...**

కారేపల్లి,జూన్ 18 (విజన్ ఆంధ్ర) : సింగరేణి మండలం మాదారం,భిక్య తండా ప్రాథమిక పాఠశాలల్లో గురువారంసామూహిక అక్షరభాసం కార్యక్రమం డైరీల ఆవిష్కరణ, పిల్లలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదారం హెచ్ఎం బానోత్ పాపలాల్ అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ లు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం ఉచిత పుస్తకాలు 21 రకాల వస్తువుల కిట్టు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదారం పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ నాగేశ్వరరావు, అంగన్వాడి టీచర్లు తుమ్మలపల్లి అనంతమ్మ, జమీలబేగం,పంచాయితీ కార్యదర్శి కృష్ణవేణి, ప్రధాన ఉపాధ్యాయురాలు వనజ,శోభారాణి, వార్డు సభ్యులు వాంకుడోత్ రమేష్,మాలోత్ విజయ,అజ్మీరా మమత,అంగన్వాడీ టీచర్ రాజమణి,అజ్మీరా సురేష్,రమేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఓటర్ల జాబితా సవరణలో బిఎల్ఓలు కీలకం

**- అదనపు కలెక్టర్ పీ.శ్రీజ**

ఏన్కూరు, జూన్ 18( విజన్ ఆంధ్ర): ఓటర్ల జాబితా సవరణలో బిఎల్ఓల పాత్ర కీలకమని జిల్లా అదనపు కలెక్టర్ పీ.శ్రీజ అన్నారు. గురువారం ఏన్కూరులోని రైతు వేదికలో ఓటర్ల జాబితా సవరణపై బిఎల్ఎ, బిఎల్ఓ, గ్రామ సర్పంచులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ భాగంగా ఓటర్ల జాబితా సవరణ పక్కాగా తయారు చేయాలని ఆదేశించారు. అందులో భాగంగా జూన్ 25వ తేదీ నుండి బిఎల్ఎ, బిఎల్ఓలు నేరుగా ఓటర్ల ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలు, చిరునామాలను ధ్రువీకరించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో డూప్లికేట్, బోగస్ ఓట్లను తొలగించడం, చనిపోయిన వారి పేర్లు తీసివేయాలని, బూత్ లెవెల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎనిమరేషన్ ఫామ్ ను దగ్గరుండి తప్పులు లేకుండా పూర్తి చేయించాల్సిన బాధ్యత బిఎల్ఓలదే అన్నారు. ఓటర్లు బిఎల్ఓలకు సహకరించి తమ వివరాలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ భాగ్యశ్రీ, బిఎల్ఎలు, బిఎల్ఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఎమ్ఆర్ తాడిచర్ల-1 కోల్ బ్లాక్‌లో ఘనంగా 'వన' మహోత్సవం

**- ఘనంగా జరిగిన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం**

మల్హర్, జూన్ 18 విజన్ ఆంధ్ర : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వనమహోత్సవం – 2026' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఏఎమ్ఆర్ కోల్ బ్లాక్ 1 ప్రాజెక్ట్ ప్రాంగణంలో గురువారం విస్తృత స్థాయిలో మొక్కలు నాటారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో మొక్కలు నాటే ఈ కార్యక్రమం జూన్ 18న అధికారికంగా ప్రారంభం కావడంతో, సంస్థ ప్రాంగణంలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ లక్ష్మణ్ టిజిజెన్‌కో ఏఈఈ వెంకటేశ్వరరావు, ఏఎమ్మార్ ప్రాజెక్టు హెడ్, వైస్ ప్రెసిడెంట్ ఏ. ప్రభాకర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన గనుల నిర్వహణ మరియు హరిత భవిష్యత్తు నిర్మాణానికి ఏఎమ్ఆర్ సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె.ఎస్.ఎన్. మూర్తిమైన్, మేనేజర్ జి. శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కె. సురేష్ బాబు, ఎస్టేట్ ఆఫీసర్ రామచంద్ర మూర్తి, పర్యావరణ అధికారి రామ్ కుమార్, డిజీఎం సర్వే ఎం. సర్వోత్తమ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ కె. కిషన్ హెచ్ ఆర్ డీజీఎం ఐఆర్ జి. రమేష్ బాబు, ఏఎమ్మార్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.



# ఎమ్మార్పీఎస్ మర్పల్లి గ్రామ కమిటీ ఎన్నిక

**- మాదిగల ఐక్యత, అభ్యున్నతికి కృషి చేస్తాం: నవీన్ కుమార్**

మర్పల్లి, జూన్ 18 (విజన్ ఆంధ్ర): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చేపట్టిన "గో టు విలేజ్" కార్యక్రమంలో భాగంగా మర్పల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోడిగంటి మల్లికార్జున్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బక్క నవీన్ కుమార్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షుడిగా కె. నర్సింలు, అధికార ప్రతినిధిగా బక్క మహిపాల్, ప్రధాన కార్యదర్శిగా డప్పు చిరంజీవి, కార్యదర్శిగా మాలే ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా బక్క జయంత్, ప్రచార కార్యదర్శిగా మాలే శేఖర్‌లను ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా పొట్టి విజయ్ కుమార్, బక్క జైపాల్ బాధ్యతలు చేపట్టగా, గౌరవ ప్రధాన సలహాదారులుగా బక్క ప్రభాకర్, పబ్బే



వసంత్ కుమార్‌లను నియమించారు. నూతన అధ్యక్షుడు బక్క నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో మాదిగల ఐక్యత, హక్కుల పరిరక్షణ, సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తూ జాతి అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి భర్వాద్ మాదిగతో తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆమరణ దీక్ష చేస్తే కానీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంచరా ?

**- అధికారుల నిర్లక్ష్యం పాలకుల కపట ప్రేమ.**

**- ఓట్ల కోసమే పేదల పక్షం.**

**- తొర్రూరు డి లిమిటేషన్ లో ఎస్ సి నియోజక వర్గం అవుతుందనే చిన్న చూపా ?**

**- కలెక్టర్ మేడం మీరన్న జోక్యం చేసుకోండి .**

తొర్రూరు జూన్ 17 (విజన్ ఆంధ్ర ) : పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూర్ మండలం తొర్రూర్ మున్సిపాలిటీ డి లిమిటేషన్ లో తొర్రూర్ నియోజకవర్గముగాఏర్పడటంతోతొర్రూర్ఎస్సినియోజకవర్గం గా ఏర్పడుతుందని అపోహలతో అధికార ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిపై శ్రద్ధ చూపడం లేదు అనిప్రజలుచర్చించుకుంటున్నారు. అందుకే తొర్రూర్ మున్సిపల్ పరిధి లోని గోపాల గిరి వెళ్ళే దారి లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇల్లు జాగా లేని వారి కోసం 284 ఇల్లు మంజూరు చేసి కట్టించారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజాసేవ కోసమే పేద ప్రజల అభ్యున్నతి కోసమే రాజకీయాల్లోకి వస్తున్నా మని చెప్పిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి గెలిచి 30 నెలలు దాటిన తొర్రూర్ పేద ప్రజలకు డబల్ బెడ్ రూములు అందజేయాలని ఆలోచన ఇప్పటికి రాకపోవడం బాధాకరమైన విషయమని తొర్రూర్ ప్రజలు ఆలోచిస్తున్నారు. ఇప్పటికైనా పేద ప్రజల పక్షాన ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి నిలబడి అధికారులకు చెప్పి పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచే విధంగా చర్యలు తీసుకొని పేద ప్రజలను ఒక ఇంటి వారిని చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా పంచకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేసే ఆలోచనలో కొందరు ఉన్నట్లు మా దృష్టికి తెచ్చినారు. కావున కలెక్టర్ స్నేహ శబరిష్, ఆర్డీవో గణేష్, తాసిల్దార్ జి శ్రీనివాస్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కమిషనర్ శ్యాంసుందర్ చైర్మన్ శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, కౌన్సిలర్లు కొద్దిరోజులలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంచే ఆలోచన చేయాలని పేద ప్రజల ఆకాంక్ష ఆకాంక్షను నెరవేర్చే బాధ్యత అధికారుల ది ప్రజా పాలకులది.

## కన్నాల సర్పంచ్‌ను కలిసిన శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్

బెల్లంపల్లి, జూన్ 18 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయితీలో నూతనంగా ప్రారంభమైన శ్రీ చైతన్య కార్పొరేట్ స్కూల్ ప్రిన్సిపల్ సంజీవ్ గురువారం గ్రామ సర్పంచ్ నాతరి మల్లమ్మను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ అకౌంటెంట్ ఉయ్యాల లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, సీనియర్ నాయకులు అసంపల్లి నర్సయ్య, బండి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కూల్కి అవృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని సర్పంచ్ నాతరి మల్లమ్మ పేర్కొన్నారు.



## నేరస్తులను చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటాం

**- అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం**

**- మధిర రూరల్ ఎస్సై విశ్వతేజ**

మధిర,జూన్18(విజన్ ఆంధ్ర)శాంతిభద్రతలకు విద్యార్థులు కలిగించే వ్యక్తులపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్సై అమర్ల పూడి విశ్వతేజ అన్నారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరస్థులకు ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండదని కేవలం పౌరులకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. ఇసుక అక్రమ రమాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా శాంతి భద్రతలకు విఘాధం కల్పించినా, కోడిపందాలు, జూదం నిర్వహించినా తనకు సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలను కాపాడే విషయంలో ప్రజలు సహకారం అందించాలని ఆయన కోరారు



# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ఫోకస్ పెట్టాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా జూన్ 18 (విజన్ ఆంధ్ర ) : చిట్యాల మండలం చల్లగరిక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భనలో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని అన్ని తరగతి గదులను, మధ్యాహ్న భోజన శాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వేసవి సెలవులు ఎలా గడిపారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైనందున విద్యార్థులంతా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

?పాఠశాలలో మౌలిక వసతులు, సౌకర్యాలు అద్భుతంగా ఉన్నప్పటికీ, విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో హాజరు శాతాన్ని గణనీయంగా పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి జ్ఞానాన్ని పరిశీలించారు. విద్యార్థులంతా బాగా చదువుకుని, ఉన్నత విద్యావంతులుగా వారి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని విద్యార్థులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. విద్యార్థులలో పఠనాశక్తి పెంపొందించేందుకు లైబ్రరీ పుస్తకాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. లైబ్రరీ కార్డు నిర్వహించాలని సూచించారు. అనంతరం విద్యారులతో కలిసి భోజనం చేసి, వంటలు బావున్నాయని వంటవాళ్ళను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, తహసీల్దార్ వసంత రావు, ఎంపిడిఓ జయశ్రీ, ఎంఈఓ రఘుపతి, సర్పంచ్ జంపయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై శిక్షణ

- జూన్ 25 నుంచి ఇంటింటి గణన ప్రారంభం
- బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలి
- వలసలు, మరణించిన ఓటర్ల వివరాలపై ప్రత్యేక దృష్టి
- అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల



దుండిగల్, జూన్ 18: (విజన్ ఆంధ్ర) ; ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సూపర్‌వైజర్లకు గురువారం దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్, గండిమైసమ్మ తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు, ఓటర్ల జాబితాలోని లోపాలను సరిదిద్దడమే ప్రధాన లక్ష్యమన్నారు.

వలస వెళ్లిన వారు, మరణించిన ఓటర్లు, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో పేర్లు నమోదైన ఓటర్ల వివరాల పరిశీలనలో బీఎల్ఓలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సేకరించే సమాచారం ఖచ్చితంగా ఉండేలా ఇంటింటి సర్వేను నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు.

**సవరణ ప్రక్రియ షెడ్యూల్ వివరాలు...**

ఇంటింటి గణన (హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్): జూన్ 25 నుంచి జూలై 24 వరకు,

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ: జూలై 31, క్లెయిములు, అభ్యంతరాల స్వీకరణ: జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు, విచారణ, పరిష్కారాల ప్రక్రియ: జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు, తుది ఓటర్ల జాబితా ప్రచురణ: అక్టోబర్ 1,

**బీఎల్ఓల బాధ్యతలు..**

జూన్ 25 నుంచి ప్రతి ఇంటిని సందర్శించి, ముందస్తుగా ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారమ్‌లను రెండు ప్రతుల్లో ఓటర్లకు అందజేయాలని అధికారులకు వివరించారు. ఫారమ్‌లను నింపడంలో అవసరమైన సహాయం అందించడంతో పాటు, పూర్తి చేసిన ఫారమ్‌లను సేకరించి ఒక ప్రతిని తమ వద్ద ఉంచుకుని, మరో ప్రతిపై రసీదు జారీ చేసి ఓటర్లకు అందించాలని సూచించారు. అలాగే, భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా ఓటర్లు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని సూపర్‌వైజర్లు, బీఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని సవరణ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై అవగాహన పొందారు.

# మైనార్టీ గురుకులంలో ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేసిన చైర్‌పర్సన్ దావ స్వాతి

బెల్లంపల్లి, జూన్ 18 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థినులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి చేతుల మీదుగా విద్యార్థులకు అందచేశారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దావ స్వాతి మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠశాలలు పునఃప్రారంభమైన వెంటనే తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందజేసిందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని, విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకుని, ఉన్నత స్థాయిలో చేరుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



# తాండూర్లో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

-వసతి గృహాల్లో ఆకస్మిక తనిఖీ,డంపింగ్ యార్డ్ పరిశీలన

-2 బి హెచ్ కె ఇళ్ల నిర్మాణం వేగాంతం చేయాలని ఆదేశాలు

-మిషన్ భగీరథ ట్యాంకు నిర్మాణం పరిశీలన

-వసతి గృహాలో నాణ్యమైన భోజనాన్ని అందించాలి

-వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

తాండూరు జూన్ 18 (విజన్ ఆంధ్ర) వసతి గృహాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులను ఆదేశించారు. గురువారం తాండూర్ మున్సిపల్ పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ అభివృద్ధి పనులతో పాటు వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... డంపింగ్ యార్డ్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలన్నారు. మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకు పనులను నాణ్యతతో చేపట్టాలని ఆయన తెలిపారు. శాంతినగర్ పార్కులో వివిధ పరికరాలను సమకూర్చి అభివృద్ధి పర్చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. 2 బి.హెచ్.కె ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తి మౌలిక సదుపాయాలతో సిద్ధం చేయాలని ఆయన తెలిపారు. గిరిజన, మైనారిటీ బాలికల సంక్షేమ వసతి గృహాలలో వంట గది, నిత్యావసర సరుకుల నిల్వ గదిని పరిశీలించి గడువు తేదీ పూర్తయిన సరుకులను వాడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆకస్మిక తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, హౌసింగ్ డిఈ మహమ్మద్ ఖలీముద్దీన్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎడ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ

మల్హార్, జూన్ 18 విజన్ ఆంధ్ర : మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు ఈ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న సర్పంచ్ కు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక...

బోధన్, జూన్ 18(విజన్ ఆంధ్ర) : బోధన్ మండల ఉప సర్పంచ్ ల కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఊట్పల్లి గ్రామ ఉప సర్పంచ్ నరేష్ గౌడ్ ను అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా రాంపూర్ సాయికుమార్, కోశాధికారిగా మధుబాబు పంటఖుర్దు క్యాంపు, ఉపాధ్యక్షులుగా పెగడపల్లి షబ్బీర్, సంగం సుప్రజ, సహాయ కార్యదర్శులు గా సాయిలు మావంది ఖుర్దు, సుభాష్ బండార్ పల్లి, మిగతా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.





## నెల్లుట్ల గ్రామంలో వర్షం కోసం కప్పతల్లి ఆట

లింగాల గణపురం జూన్ 18( విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ కప్పతల్లి ఆట నిర్వహించారు
ఉపాధి హామీ కూలీలు మరియు రైతులు వర్షాలు పడక వాన దేవుని స్మరించుకుంటూ ఇంటింటి తిరుగుతూ కప్పతల్లి ఆటపాటలతో ర్యాలీ గ్రామపంచాయతీ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్ వార్డ్ మెంబర్స్ కత్తి శ్రీవాణి మరియు గ్రామ రైతులు యువకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# కొయ్యూరులో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల పనుల శ్రీకారం

## - లబ్ధిదారుల ఇండ్ల స్థలాల వద్ద ముగ్గులు పోసిన నేతలు



మల్హర్, జూన్ 18 విజన్ ఆంధ్ర : మల్హర్ రావు మండలం కొయ్యూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థలాలలో ముగ్గు పోసే కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కొయ్యూరు సర్పంచ్, మల్హర్ రావు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల ఇండ్ల స్థలాలను పరిశీలించి, ముగ్గులు వేసి పనులను అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి, ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, ఎంపీడీవో క్రాంతి కుమార్, ఏఈ రంజిత్, పంచాయతీ కార్యదర్శి రాజు పాల్గొని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్ లకవత్ సవేందర్, మూడో వార్డు సభ్యురాలు వేల్పుల సారమ్మ, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు అరివేండి పద్మ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతిరెడ్డి మహేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు లకవత్ రాజేందర్, యూత్ ఉపాధ్యక్షుడు బిస్కుల అశోక్, బూత్ అధ్యక్షుడు వేల్పుల మహేందర్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటేష్, మండల మహిళా జనరల్ సెక్రటరీ తెప్పల రజిత, మాజీ ఉప్ప సర్పంచ్ కొండూరు మమత, సీనియర్ నాయకులు బొమ్మ మల్లారెడ్డి, అంగోత్ రవీందర్, కుంభం బాపురెడ్డి, పేరుమండ్ల మల్లేష్, పర్వతాల లచ్చన్న, వేమునూరి రామక్క, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో

# సమీక్ష సమావేశం

## డీఎల్పీఓ యాదయ్య

పెద్ద శంకరంపేట్, జూన్ 18 :విజన్ ఆంధ్ర : పెద్ద శంకరంపేట్ మండలంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశంలోఎస్ డబ్ల్యూ ఎం (ఎజెవీ-2026,) గ్రామ పారిశుద్ధ్యం, నాలుగు రకాల చెత్త సేకరణ, నర్సరీల నిర్వహణ మరియు గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమగ్రంగా చర్చించారు.గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, ఇంటింటి చెత్త సేకరణను క్రమబద్ధంగా నిర్వహించాలని, తడి చెత్త, పొడి చెత్త, శానిటరీ వ్యర్థాలు ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీ నర్సరీలను సక్రమంగా నిర్వహించి, మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వన మహోత్సవం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆదేశించారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేసి ఆదర్శ గ్రామాల నిర్మాణానికి సహకరించాలని డీఎల్పీఓ యాదయ్య, సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో క్రాంతికుమార్, ఎంపీఓ జాకీర్ హుస్సేన్, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



లక్షెట్టిపేట జూన్ 18, (విజన్ ఆంధ్ర ) పట్టణంలోని సీఎస్ఐ చర్చి రోడ్లో నివాసం ఉండే మద్దెల వివేక్ ( 24) అనే యువకుడు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకొని చికిత్స పొందుతూ కరీంనగర్ ఆసుపత్రిలో మృతి చెందాడని ఎస్ఐ గోపతి సురేష్ గురువారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు డిగ్రీ విద్య మధ్యలో ఆపి ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. తన ఇద్దరు చెల్లెలు మంచిగా చదువుకొని ప్రైవేటు ఉద్యోగాలు చేస్తుండగా తాను మాత్రం చదువు మధ్యలో ఆపి ఖాళీగా ఉంటున్నానని మనస్థాపం చెంది ఈనెల 16న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పంటకు కొట్టే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా స్థానికులు కుటుంబ సభ్యులు లక్షెట్టిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. మృతునికి ఇంకా పెళ్లి కాలేదు మృతుని తండ్రి కమలాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మల్లన్న ఆలయంలో వేలంపాట

**కొమురవెల్లి,18 జూన్ ( విజన్ ఆంధ్ర) :** సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వేలం పాటలు భాగంగా ఈ సంవత్సరం కూడా వేలం పాటలు వేయడం జరిగింది. దీనిలో భాగంగా స్వామి వారికి కొట్టేటువంటి కొబ్బరికాయలు 48 లక్షల రూపాయలకు పొట్ల చెరువు తిరుపతి, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొను హక్కులు మహేందర్ 75 లక్షల 116, ఎల్లమ్మ దగ్గర ఒడి బియ్యం సానాది వెంకటేష్ 22 లక్షల 30 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో తో పాటు అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ తో పాటు, ప్రజలు టెండర్ దారులు పాల్గొన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం స్వామివారికి ఆదాయం పాట హెచ్చుగా వచ్చిందని ఆలయ వర్గాలు హర్షం వ్యక్తం చేశారు .

## నోట్ బుక్స్ పంపిణీ

లక్షెట్టిపేట జూన్ 18, (విజన్ ఆంధ్ర) మండలంలోని కొత్త కొమ్ము గూడెం లోని ప్రాథమికోన్నత పాఠశాలలో కి.శే. ఒగేటి సాయికుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ, సురేష్,సుమన్, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యం:

## - చైర్‌పర్సన్ దావ స్వాతి

బెల్లంపల్లి, జూన్ 18 విజన్ ఆంధ్ర : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 4వ వార్డులోని మండల ప్రజా పరిషత్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తెలంగాణ ప్రభుత్వం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, స్థానిక కౌన్సిలర్ ఈట కమల, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దావరమేష్, నాయకులు ,మున్సిపల్, మెప్మ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చందర్ తండాలో సీసీ రోడ్డు ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



విజన్ ఆంధ్ర - సిర్గాపూర్ జూన్ 18 : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలం వాసర్ చందర్ తండా లో సర్పంచ్ రుక్మిణి పుల్ సింగ్ ఆహ్వానం మేరకు చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్ రుక్మిణి పుల్ సింగ్ చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా తండా ప్రజలకు నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేపట్టి తండా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రుక్మిణి పుల్ సింగ్, కౌన్సిలర్ బాణపురం రాజు, ఉపసర్పంచ్ తావురు ,రాంసింగ్, మాజీ సర్పంచ్, బాబు, దివాకర్ రెడ్డి, వార్డు సభ్యులు, తండా మరియు గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అక్షర హై స్కూల్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రాధికార ప్రతినిధి శేక్షావలి ఆచారి

## - సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి

అయిజ జూన్ 18 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ అక్షర హై స్కూల్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. అక్షర హై స్కూల్ యాజమాన్యం మహేందర్ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, అయిజ మండల సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కటింగ్ చేసి పాఠశాలలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

నాణ్యమైన విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందించాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్. మద్దిలేటి, మైనర్ బాబు, మహబూబ్ పాషా, మాజీ కౌన్సిలర్ రాజు నారాయణ, జిల్లా ఎస్సీ–ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాల మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి బసవరాజు, రఘు గౌడ్, రఫీ, మైనార్టీ టౌన్ అధ్యక్షుడు షాలు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొని పాఠశాల యాజమాన్యాలకు శుభాకాంక్షలు తెలిపారు.

# కార్యదర్శిని నియమించాలని తహసిల్దార్ కు వినతి

నల్లబెల్లి,జూన్18(విజన్ ఆంధ్ర):మండల కేంద్రానికి రెగ్యులర్ కార్యదర్శి లేక గ్రామపంచాయతీ కార్యాలయానికి సంబంధించిన అనేక సమస్యలు పేరుకుపోతున్నాయని సీపీఐ మండల కార్యదర్శి బట్టు సాంబయ్య అన్నారు . ఈ మేరకు కార్యదర్శిని నియమించాలని కోరుతూ గురువారం సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ ముప్పు కృష్ణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... మండల కేంద్రానికి గ్రామపంచాయతీ కార్యదర్శి లేనందున గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి ఇచ్చే వేతనాల తీర్మానాలు చేయకపోవడం మూలంగా సిబ్బందికి వేతనాలు సకాలంలో అందకుండా పోతున్నాయన్నారు.గ్రామ పంచాయితికి రావలసిన గృహ , వాణిజ్య పన్నుల వసూళ్ళతోపాటు నూతన నిర్మాణ అనుమతులు పెండింగ్ లో పడే అవకాశాలు ఉన్నాయన్నారు.గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ పథకాల విషయాలతో పాటు, అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. వర్షాకాలం ప్రారంభం




అవుతున్న పరిస్థితుల్లో ఖచ్చితంగా కార్యదర్శి అవసరం ఉందని వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శిని నియమించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం, భూజగుండ్ల నర్సయ్య, రాజబాబు, సురేష్ , నర్సయ్య, బీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విష్ణుపురి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

## - పట్నం మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ జెర్కోని మమత రాజు

## విష్ణుపురి కాలనీలో కౌన్సిలర్ మార్నింగ్ వాక్

ఇబ్రహీంపట్నం, జూన్ 18 (విజన్ ఆంధ్ర ) : విష్ణుపురి కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని 5వ వార్డు కౌన్సిలర్ జెర్కోని మమత రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు కౌన్సిలర్ జెర్కోని మమత రాజు మార్నింగ్ వాక్ లో భాగంగా గురువారం విష్ణుపురి కాలనీని సందర్శించారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు మరియు ఎలక్ట్రికల్ 3–ఫేజ్ లైన్ సమస్యల గురించి స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. భారత్ గార్డెన్, గాంధీనగర్ ప్రాంతాల నుండి వచ్చే మురుగు నీటిని విష్ణుపురి కాలనీలోకి మళ్లించడం వల్ల కాలనీలో చెరువులా నీరు నిలిచిపోతుందని తెలిపారు. దీనివల్ల దోమలు, పందులు పెరిగి, దుర్వాసన వ్యాపించి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని విన్నవించారు. ఇట్టి సమస్యపై మున్సిపల్ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు కౌన్సిలర్ కు వివరించారు. అలాగే 3–ఫేజ్ విద్యుత్ లైన్ మరియు స్ట్రీట్ లైట్ల సమస్యలను కూడా ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కౌన్సిలర్ జెర్కోని మమత రాజు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. విష్ణుపురి



కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. కాలనీ వాసుల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని చెప్పారు. కాలనీ వాసుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మంద సుధాకర్, కాలనీవాసులు యు.మహేందర్, లింగమయ్య, టి.గణేష్, సేవ్యానాయక్, ఎ.రాజు, ఎస్.కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పొదల్లో చిక్కుకున్న ట్రాన్స్ ఫార్మర్..

## ప్రమాద ఘంటికలు

## నిర్వహణ లేక అడవిని తలపిస్తున్న పరిసరాలు

## వెంటనే శుభ్రం చేయాలని స్థానికుల విజ్ఞప్తి



పెద్ద శంకరంపేట్, జూన్ 18: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ పట్టణంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ అడవి పొదలు, తీగలు విపరీతంగా పెరిగి పూర్తిగా కమ్మేయడంతో ప్రమాదం పొంచి ఉ ందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్వహణ లోపంతో ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాలు అడవిని తలపించేలా మారాయని, వర్షాకాలంలో షార్ట్‌సర్క్యూట్, అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని చెబుతున్నారు.

పొదల కారణంగా పాములు, ఇతర విషజంతువులు సంచరించే ప్రమాదం కూడా పెరిగిందని, విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వహణ పనులు చేపట్టేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే స్పందించి పొదలను తొలగించి ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాలను శుభ్రపరిచి భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.

# జక్కర్తి రాములు కుటుంబానికి అండగా ఉంటాం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోటే శ్రీశైలం

ఇబ్రహీంపట్నం, జూన్ 18 (విజన్ ఆంధ్ర ) : జక్కర్తి రాములు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోటే శ్రీశైలం అన్నారు. యాచారం మండలం నక్కర్త మేడిపల్లి గ్రామానికి చెందిన రాములు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం మేడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబ సభ్యులకు పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం, బియ్యం పంపిణీ చేశారు. రాములు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాన్ని మానవతా వాదులు ఆదుకోవాలన్నారు. రాములు కుటుంబానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, ఉపసర్పంచ్



మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఆడాల శ్రీకాంత్, ఎరుకలి జ్యోతి కృష్ణ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి బాలరాజ్, రమేష్, సురేష్, మధుకర్, ఆడాల శివ, పృధ్వీరాజ్, యాదయ్య, బాలు, బెత జంగయ్య, సంగేమ్ మల్లేశ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకుల సమావేశం లో పాల్గొన్న ఘోను శ్రీశైలం గౌడ్:

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూన్ 18 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి: తాజ్ కృష్ణ హోటల్లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నాయకుల సమావేశం లో పాల్గొన్న కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కరీంనగర్ జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై ముందుకెళ్లాల్సిన అంశాలపై దిశా నిర్దేశం చేయడం జరిగింది. సమావేశం అనంతరం కరీంనగర్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, జన్మదినం సందర్భంగా మంత్రులు స్థానిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు శ్రీశైలం గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం , విజయ రమణారావు, కవ్వంపల్లి సత్యనారాయణ , మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ , నియోజకవర్గ ఇన్చార్జ లు, ప్రణవ్, కె, మహేందర్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హాథీరామ్ బావాజీ జయంతి మహోత్సవం జులై 19



తిరుపతి : శ్రీ స్వామి హాథీరాం బావాజీ జయంతి మహోత్సవం జులై 19 జరుగుతుందని శ్రీ స్వామి హాథీరాం బావాజీ ఆలయ ట్రస్ట్ చైర్మెన్ బుక్కే శివ నాయక్ ఒక ప్రకటలో తెలిపారు.

హాథీరాం బావాజీ ఆషాడ శుక్ల పంచమి రోజున జన్మించారని, ఈ సంవత్సరం జ్యేష్ట అధికమాసం వచ్చినందున, ఆషాడ శుక్ల పంచమి 19-07-2026 ఆదివారం రోజున వస్తుందని, ఆరోజు శ్రీ స్వామి హాతీరామ్ బావాజీ జయంతి భోగ్ మహోత్సవమును ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. శ్రీ స్వామి బాలాజీ హాతీరామ్ బావాజీ ఆలయం, వేదాంతపురం, విద్యుత్ నగర్, తిరుపతలో వుందని, ఈ ఆలయంలో బంజారా సంప్రదాయానికి ప్రతీకగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామని, ఈ సందర్భంగా కళాకారులు, భక్తులు సంప్రదాయ వేషధారణలతో నృత్యాలు, నాటికలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారితో హాతీరామ్ బావాజీ పాచికలు ఆడిన పవిత్ర చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఆ ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని ట్రస్ట్ చైర్మెన్ బుక్కే శివా నాయక్ విజ్ఞప్తి చేసారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తా..

## బీజేపీ చేవెళ్ల మున్సిపల్ కార్యదర్శిగా గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి



చేవెళ్ల, జూన్ 18 (విజన్ ఆంధ్ర) : పార్టీ అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్యకర్తలతో కలిసి బీజేపీని మరింత బలోపేతం చేస్తానని నూతన మున్సిపల్ కార్యదర్శి గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మున్సిపల్ కార్యదర్శిగా ఆయన ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి గురువారం 'విజన్ ఆంధ్ర' తో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తన ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. యువతకు అవకాశాలు కల్పిస్తున్న పార్టీ నిర్ణయం తనకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. కార్యకర్తల సహకారంతో మున్సిపాలిటీ పరిధిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందజేశారు.

# నాణ్యమైన విద్య శ్రీ వాణి స్కూల్ సొంతం

అనంతపురం రూరల్ జూన్ 18 ( విజన్ ఆంధ్ర ): క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను బోదిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న పాఠశాలగా కూడేరు లోని ప్రధాన రహదారిలో ఉన్న శ్రీ వాణి స్కూల్ ఆఫ్ లెర్నింగ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు పేరుంది. పాఠశాలలు పునఃప్రారంభం నుంచి శ్రీవాణి స్కూల్ విద్యార్థుల రద్దీతో కళకళలాడింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల అధినేత శ్రీధర్ బాబు మాట్లాడుతూ తమ పాఠశాలలో నర్సరీ నుంచి ఎనిమిదో తరగతి వరకు విద్యను బోదిస్తున్నామని ముందుగా తమ స్కూల్ పైన నమ్మకం తో విద్యార్థులను చేర్పించిన ప్రతి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అన్నారు. అదేవిదంగా అతి తక్కువ ఫీజుల తో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ మంచి స్కూల్ గా పొందడం చాలా సంతోషంగా ఉందని శ్రీధర్ తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులు తల్లిదండ్రులు కూడా తమ స్కూల్ వైపే మొగ్గు చూపుతున్నారని వారి నమ్మకాన్ని దృష్టిలో ఉంచులోని మరింత బాధ్యతతో ముందుకు వెళ్తామని ఆయన స్పష్టం చేసారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



ఇబ్రహీంపట్నం, జూన్ 18 (విజన్ ఆంధ్ర ): అర్హులైన ప్రతి ఓటరు పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల నమోదు అధికారి ( ఈఆర్ఓ ) ఆర్డీవో వై.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో) మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) ఇబ్రహీంపట్నం వై.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ ) కార్యక్రమానికి సంబంధించిన ముఖ్యాంశాలు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ఎన్యుమరేషన్ ఫాం, మ్యాపింగ్ మరియు మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను, తదితర అంశాలపై వివరంగా చర్చించారు. అదేవిధంగా, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏలు)ను నియమించి మరియు వారి ద్వారా ఓటరు జాబితా పరిశీలనలో సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన ప్రతి ఓటరు పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సమావేశంలో తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేయగా, వాటిని నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల నమోదు అధికారి తెలిపారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సు కోసం జీవించే వారే నిజమైన ధన్యులు

- ప్రత్యామ్నాయ సేవా కార్యక్రమాలు అభినందనీయం
- విద్యాభివృద్ధికి రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ఇంజాపూర్ పాఠశాలలో సరస్వతీమాత విగ్రహం ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నం, జూన్ 18 (విజన్ ఆంధ్ర ) : సమాజ శ్రేయస్సు కోసం జీవించే వారు నిజమైన ధన్యజీవులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ తుర్కయంజాల్ డివిజన్ ఇంజాపూర్ కు చెందిన బొక్క భూపాల్ రెడ్డి అనే వ్యక్తి తన 83వ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుల తల్లి సరస్వతీమాత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సరస్వతీమాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. భూపాల్ రెడ్డి పాఠశాలకిచ్చిన యూనిఫాం, పుస్తకాలు, ప్లేట్లు, ఇతర వస్తువులను విద్యార్థులకు అందజేశారు. భూపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భూపాల్ రెడ్డి నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించి, మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. పిల్లల భవిష్యత్ కోసం భూపాల్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహించటం పట్ల ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. సమాజంలో సేవా దృక్పథం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. తమకున్నదానిలో కొంత ఇతరులకు పంచినప్పుడే ఉన్నతమైన సమాజం నిర్మితమవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. సరికొత్త విధానాలతో భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నట్లు చెప్పారు. భూపాల్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని మరికొంతమంది దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్ రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల పబ్లిక్ స్కూల్ పై సమగ్ర విచారణ జరపాలి

- ఆరుట్ల గ్రామ బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

ఇబ్రహీంపట్నం, జూన్ 18 (విజన్ ఆంధ్ర): తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు గురువారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ మానుపాటి శోభ కుమార్‌తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ ఆఫీషల్ మీటింగులో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదిక మీద ఎలా వుంటారని ప్రస్తావించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి సుమారు రూ.12 కోట్ల వ్యయం జరిగిన నేపథ్యంలో ఆ ఖర్చుపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే అసమర్థత కారణంగానే ముఖ్యమంత్రి ఆరుట్ల గ్రామానికి ప్రత్యేక నిధులు ప్రకటించలేదని ఆరోపించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో ఆరుట్ల గ్రామానికి చెందిన విద్యార్థులకు ప్రాధాన్యతనిస్తూ అడ్మిషన్లు కల్పించాలని, మండలానికి చెందిన విద్యార్థులకు తగిన అవకాశాలు ఇవ్వాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆరుట్ల గ్రామంలోని విద్యాసంస్థలను పట్టించుకునే పరిస్థితి లేదని, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కృషితోనే గ్రామంలో విద్యారంగం అభివృద్ధి చెందిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గర్ల్స్ హైస్కూల్ భవనం, బాలుర హైస్కూల్ భవనం, మోడల్ స్కూల్ తదితర విద్యాసంస్థల నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే ఆరుట్ల గ్రామంలో స్కూల్ గదులు లేవని చెప్పడం ఆశ్చర్యకరమని, గతంలో ఈ పాఠశాలల్లో సుమారు 1200 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేశారని గుర్తు చేశారు. స్కూల్ అభివృద్ధికి ప్రధాన కారణం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అని అన్నారు. ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానుపాటి శోభ కుమార్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి గ్రామానికి వచ్చిన సందర్భంలో గ్రామ సమస్యలపై మెమోరాండం అందించేందుకు ప్రయత్నించినా అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గ్రామ సర్పంచ్ అయినప్పటికీ తగిన గౌరవం లభించడం లేదని అన్నారు. గ్రామానికి రోజుకు 9 లక్షల లీటర్ల తాగునీరు అవసరం కాగా ప్రస్తుతం 2 నుంచి 3 లక్షల లీటర్ల వరకు మాత్రమే సరఫరా అవుతోందని తెలిపారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రికి ప్రత్యేక మెమోరాండం అందజేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాము, పార్టీ సీనియర్ నాయకులు మాదుగుల కృష్ణ, నూతనగంటి శేఖర్, ఎం.డి.జానీపాషా, చిందం రఘుపతి, చిందం జంగయ్య, మంకు వినోద్, రావుల జంగయ్య, మాదుగుల బాలమణి, మెట్రి పద్మ, ఐలయ్య, ఎం.డి.సద్దాం, బర్మల వెంకటేష్, శివకుమార్, ఆమంచ రంజిత్, బైకని మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారణ్య విద్యాలయ (ప్రైవేట్ పాఠశాలను) ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు,మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అయిజ జూన్ 18 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని భరత్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యారణ్య విద్యాలయ (ప్రైవేట్ పాఠశాలను) అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే విజయుడు, అయిజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ హాజరయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్ రెడ్డి ప్రజాప్రతినిధులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ పాఠశాల ప్రాంగణాన్ని, తరగతి గదులను, ఆధునిక విద్యా సౌకర్యాలను పరిశీలించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ, నాణ్యమైన విద్యే సమాజ పురోగతికి పునాది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం అత్యాధునిక విద్యా అవకాశాలు అందుబాటులోకి రావడం సంతోషకరం. విద్యారణ్య పాఠశాల విద్యార్థుల్లో విజ్ఞానాన్ని, విలువలను, నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉత్తమ విద్యా సంస్థగా ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు. విద్యార్థుల కలలను సాకారం చేసే విద్యా ఆలయంగా విద్యారణ్య పాఠశాల నిలవాలి. విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, క్రీడా నైపుణ్యాలను పెంపొందిస్తూ ఆదర్శ విద్యా సంస్థగా గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యాన్ని అభినందించిన ప్రజాప్రతినిధులు, విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. భవిష్యత్తులో ఈ విద్యాలయం వేలాది మంది విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే ప్రముఖ విద్యా సంస్థగా ఎదగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు నాగన్న గౌడ్, కౌన్సిలర్ డా కృష్ణ , కౌన్సిలర్ శివ, కో ఆప్షన్ సభ్యులు మౌలా, సూర్య, వెంకన్న గౌడ్, అశ్వ పెద్దయ్య, వెంకటేష్, నాగరాజు, డ్రిప్ శేఖరు, అంజిబాబు, లెనిన్ , వీరేష్, నరేష్, మత్తలి పరుష, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్‌లో రాష్ట్ర3వ ర్యాంక్ సాధించిన రోషిణికి ఘన సన్మానం

మానవపాడు జూన్ 18 ( విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అవకాశాలు కల్పిస్తే అసాధారణ విజయాలు సాధించగలరని మరోసారి జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని రోషిణి నిరూపించింది. ప్రాథమిక విద్య నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్న ఆమె, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్ సాధించి ప్రతిభాపాటవాలను చాటుకుంది. ఈ సందర్భంగా ఆమెను మానవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పదో తరగతిలో పాఠశాల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించిన రోషిణి, ప్రతిభ ఆధారంగా వనపర్తి విజ్ఞాన్ కళాశాలలో ఉచిత ప్రవేశం పొందింది. అక్కడ కూడా అదే క్రమశిక్షణ, పట్టుదలతో చదువుతూ రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంక్ సాధించి గ్రామానికి, పాఠశాలకు విశిష్ట గుర్తింపు తీసుకొచ్చింది.
సన్మాన సభలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థు లకు రోషిణి విజయం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. లక్ష్యసాధనకు కృషి, అంకిత భావమే ప్రధానమని ఆమె నిరూపించిం దన్నారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాల వైపు పయనిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.ఎన్. వేణుగోపాల్, విజ్ఞాన్ కళాశాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని రోషిణిని అభినందించారు.

# పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం

## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చెన్నారంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం

అచ్చంపేట జూన్ 18 (విజన్ ఆంధ్ర) : ఇందిరమ్మ పథకం కింద పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు గురువారం అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్ మండలం చెన్నారం గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణం చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లకు గృహప్రవేశాలు చేసి ఎమ్మెల్యే లబ్ధిదారులు తో కలిసి ప్రారంభించడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు ఇందిరమ్మ రాజ్యపాలన సాగుతుంది గత ప్రభుత్వాలు ఆయంలో ఇల్ల నిర్మాణాలు లేక పేదలు పడిన ఇబ్బందులను తొలగిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి నివాస యోగ్యపరమైన ఇండ్లు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే నా లక్ష్యమని ప్రజా సంక్షేమమే పరమావధి గా అచ్చంపేట నియోజవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాంప్రసాద్ గౌడ్ డిసిసి ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ జిల్లా నాయకులు కాశన్న యాదవ్ గ్రామ సర్పంచ్ రామచంద్రమ్మ ఉప సర్పంచ్ పరమేష్ గౌడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ కొండారెడ్డిపల్లి సర్పంచ్ రాధాకృష్ణ గ్రామ అధ్యక్షుడు మల్లేష్ పరమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ విభాగాల అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం

## - అడ్డుకున్న పోలీసులు
## - గన్ పార్కు వద్ద అరెస్టులు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 18 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా,తమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలిస్టులు ''ఛలో హైదరాబాద్''కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్
(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో హైదరాబాద్" పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టుల గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలు పెట్టి నివాళు లర్పించారు.అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పన్నెండేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు.తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జర్నలిస్టులను పాలకులు చిన్నచూపు చూడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి చేయి చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు మూతపడే పరిస్థితి



ఏర్పడిందని, రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ ఇవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇవ్వాలని, గ్రేటర్ హైదరాబాద్ తో సహా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని,జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ.100 కోట్లు కేటాయించాలని, జర్నలిస్టుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన అనేక మంది జర్నలిస్టులు పాల్గొని ప్లకార్డులతో నినదించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్,ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చకపోతే రాబోయే కాలంలో గత ప్రభుత్వాని పట్టిన గతే ఈ ప్రజా ప్రభుత్వానికీ పడుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయ్ కుమార్, యాదగిరి, తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిర్రా శ్రీనివాస్, దామెర జగదీశ్వర్ గుప్తా, కే. పాండురంగారావు, పద్మనాభరావు, సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి కుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, సంతోష్ కుమార్, ఎం.రవికుమార్, సుభాష్, రేగటి వెంకన్న, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, మహబూబ్ నగర్ జిల్లా కార్యాధ్యక్షుడు గండీటి నర్సింహా, కార్యదర్శి గోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మధు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరిప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, పాలడుగు సురేందర్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దూమర్ల బాస్కర్, రంగారెడ్డి జిల్లా నాయకులు అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, జిల్లా నాయకులు సత్యనారాయణ, చిన్నబాబు, శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గోవిందరావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, శివకుమార్ గౌడ్, దప్పు రామస్వామి, వాసాల బాలరాజు, శ్రీశైలం, నామమోహన్, దుర్గారావు, ప్రవీణ్, రమేష్, కొండల్ రెడ్డి, శ్యామ్ ముదిరాజ్, సామల వెంకటేష్, ఎండి ఫర్వేజ్, మంజులరెడ్డి, సుస్మిత, స్వప్న, సౌభాగ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి- డి ఈ ఓ కు వినతి



మహబూబ్‌నగర్ అర్బన్ జూన్18 (విజన్ ఆంధ్ర) : మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ (టీఎస్‌జీహెచ్‌ఎంఏ) జిల్లా యూనిట్ జిల్లా విద్యాశాఖ అధికారి  విజయకుమారికి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ సరఫరా చేయాలని కోరారు. అలాగే శానిటరీ వర్కర్ల వేతనాల చెల్లింపు, పదవీ విరమణ చేసిన సబ్జెక్టు ఉపాధ్యాయుల స్థానాల్లో సిబ్బంది సర్దుబాటు, పాఠశాల సముదాయాల్లో కంప్యూటర్ బోధకుల నియామకం, జూనియర్ అసిస్టెంట్ల కొరత నివారణ, ఎస్ఆర్ అప్‌డేట్ సమస్యల పరిష్కారం, మధ్యాహ్న భోజన పథకానికి పెరిగిన ధరలకు అనుగుణంగా బడ్జెట్ పెంపు వంటి అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అనంతప్ప, ప్రధాన కార్యదర్శి జగదీష్ కుమార్, గౌరవాధ్యక్షుడు డాక్టర్ బాలు యాదవ్ బైకాని, మండల విద్యాధికారి లక్ష్మణ్ సింగ్, ప్రధానోపాధ్యాయుడు రవిబాబు పాల్గొన్నారు.

## ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలి

**- వాటర్ ట్యాంక్ ఎక్కి వ్యక్తి ఆత్మహత్య యత్నం**

**- సీఐ హామీ ఇవ్వడంతో వాటర్ ట్యాంక్ దిగిన బాధితుడు**



గద్వాల జూన్ 18 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గురువారం హైడ్రామా చోటుచేసుకుంది. గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్న వాటర్ ట్యాంక్ పైకి ఓ వ్యక్తి పెట్రోల్ బాటిల్‌తో ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం కలకలం రేపింది.  తన భార్యతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని బాధితుడు ఆరోపించాడు. విషయం తెలుసుకున్న గద్వాల్ సీఐ టి.శ్రీను సంఘటన స్థలానికి చేరుకుని బాధితుడితొ చరవాణి ద్వారా మాట్లాడి న్యాయం చేస్తానని సీఐ టి.శ్రీను హామీ ఇవ్వడంతో బాధితుడు వాటర్ ట్యాంక్ దిగడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

## చర్ల మండలంలో వాహనం ఢీకొని అటవీ జంతువు జంబుకం మృతి

చర్ల, జూన్ 18 (విజన్ ఆంధ్ర): చర్ల మండలంలోని రాళ్ల గూడెం గ్రామం సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక (జంబుకం)నక్క దుర్మరణం పాలైంది,ప్రధాన రహదారిపై వెళు న్న క్రమంలో గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుందని సంచారం ఈ ప్రమాదానికి  గల కారణం రాత్రి వేళల్లో వేగంగా దూసుకుపోతున్న వాహనాల వల్ల ఇలాంటి వన్యప్రాణులు తరచూ ప్రమాదాలకు గురవుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, వన్యప్రాణులకు రక్షణ కరువైందని తరచూ ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేధన చేస్తున్నారు, విషయం తెలుసుకున్న అటవి శాఖ అధికారులు హుటా హుటిన సంఘటన స్థానానికి చేరుకొని, మృతి గల కారణాలను స్థానికలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేయించి ఖననం  చేస్తామని స్థానిక అటవిశాఖ అధికారులు  తెలియజేశారు.

# అరటి తోటలకు నిప్పు పెట్టిన దుండగుడు - 20 లక్షల వరకు నష్టం

కాశినాయన, జూన్ 18 (విజన్ ఆంధ్ర) స్థానిక మండలం లోని వరికుంట్ల గ్రామం జ్యోతి కి వెళ్లే దారి చెక్ పోస్ట్ సమీపమున భూవివాదం నేపథ్యంలో ఒక వ్యక్తి చేసిన దౌర్జన్యం వరికుంట్ల గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. "ఇది నా పొలం" అంటూ ఒక దుండగుడు తోటకు నిప్పు పెట్టడంతో, సుమారు 10 ఎకరాల్లో విస్తరించి ఉన్న అరటి తోటలు, ఖరీదైన డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఈ ఘోర ప్రమాదంలో సుమారు రూ.10 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు తెలిసింది చేతికొచ్చిన పంట కళ్లముందే బుగ్గిపాలు కావడంతో బాధితులు లబోదిబోమంటున్నారు.

వివాదం.. దౌర్జన్యం.. అగ్నిప్రమాదం!

స్థానికులు మరియు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.వరికుంట్ల గ్రామానికి చెందిన లక్కినేని ఆరోగ్య స్వామికి సంబంధించిన పొలాన్ని వరికుంట్ల మద్దయ్య (అలియాస్ జాను) అనే వ్యక్తి గత కొంతకాలంగా దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలోనే సదరు పొలం వద్దకు చేరుకుని, "ఈ భూమి నాదే" అంటూ గొడవకు దిగాడు. అంతటితో ఆగకుండా దౌర్జన్యానికి పాల్పడుతూ ఆ పొలానికి నిప్పు పెట్టాడు.

ఎగసిపడిన మంటలు -- మూడు పొలాలకు విస్తరణ

వేసవి కాలం కావడం, ఎండుటాకులు ఎక్కువగా ఉండటంతో మంటలు క్షణాల్లో పక్కనే ఉన్న మిగతా పొలాలకు కూడా వేగంగా వ్యాపించాయి. ఈ ఘోర అగ్నిప్రమాదంలో మూడు రైతు కుటుంబాల పంటలు సర్వనాశనమయ్యాయన్నారు

లక్కినేని ఆరోగ్య స్వామికి  చెందిన 5 ఎకరాల అరటి తోట పూర్తిగా



దెబ్బతింది

లక్కినేని మల్లికార్జున పక్కనే ఉన్న ఈ రైతుకు చెందిన 3 ఎకరాల తోట మంటల్లో చిక్కుకుంది.బుసిరెడ్డి రవీంద్రారెడ్డి కి చెందిన 2 ఎకరాల తోట కూడా పూర్తిగా కాలిబూడిదైంది.

కాలిపోయిన అరటి పిలకలు, డ్రిప్ పరికరాలు

మొత్తం 10 ఎకరాల్లో ఉన్న అరటి పిలకలు, నాణ్యమైన దిగుబడి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న చెట్లు నిలువునా కాలిపోయాయి. వీటితో పాటు పొలాల్లో అమర్చిన లక్షలాది రూపాయల విలువైన డ్రిప్ ఇరిగేషన్ పైపులు (పైప్‌లైన్లు) పూర్తిగా కరిగిపోయాయి. పంట పెట్టుబడి, డ్రిప్ వ్యవస్థ అంతా కలిసి దాదాపు రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షల మేర నష్టం వాటిల్లడంతో రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారు. తమను నిలువునా ముంచిన వరికుంట్ల మద్దయ్య (జాను) పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం స్పందించి తమకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు కన్నీరు మున్నిరవుతు అతనిపైన తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## చర్ల మండలంలో పంచాయతీ సెక్రటరీ తోకల సురేష్‌కు ఘన వీడ్కోలు

చర్ల, జూన్ 18: చర్ల మండల పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వర్తించి, ఇటీవల కొత్తగూడెంకు బదిలీపై వెళ్లిన పంచాయతీ సెక్రటరీ తోకల సురేష్‌ను మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన చర్ల మండల అభివృద్ధిలో చూపిన చొరవను, చేసిన కృషిని పలువురు కొనియాడారు.

కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ, సురేష్ తన పదవీకాలంలో చర్ల మండలంలోని వివిధ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, పంచాయతీ కార్యాలయాల పరిపాలనలో పారదర్శకతను తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో ఆయన చూపిన బాధ్యత అభినందనీయమని ప్రశంసించారు. ఆయన స్థానంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొత్త సెక్రటరీకి రాంబాబు కి కూడా ఈ సందర్భంగా సాదర స్వాగతం పలికారు, చర్ల మండలంలో పంచాయతీ సెక్రెటరీగా చేయడమంటే సవాల్ తో కూడుకున్న పని అని ప్రజలకు అందు బాటులో ఉండి పరిపాలన నిర్వహించాలని వక్తలు మాట్లాడారు, ఈ వీడ్కోలు కార్యక్రమంలో చర్ల సర్పంచ్ పూజా సామ్రాజ్యం, ఎంపీడీవో కె. ఈదయ్య, ఉప సర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, ఎం పి ఓ మూర్తి, కాంగ్రెస్ నాయకులు గుండెపూడి భాస్కర్ రావు పంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు, వీడ్కోలు సభ అనంతరం సురేష్‌ను శాలువా మరియు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు,విందు కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంచి భవిష్యత్తు,

**పొగాకు బసమ్మ,జంబులింగం పేరట బాలుర ప్రాథమికోన్నత పాఠశాలలో స్టేజి నిర్మాణం కోసం నాలుగు లక్షల వితరణ,**

**మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్**

కొత్తకోట జూన్ 18 (విజన్ ఆంధ్ర):  ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులు చదువుతుంటారని, రాబోయే కాలంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ గారు అన్నారు. గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో తన తల్లి పొగాకు బసమ్మ 5వ వర్ధంతి వేడుకలను విద్యార్థుల సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పొగాకు విశ్వేశ్వర్ గారు మాట్లాడుతూ..పొగాకు బసమ్మ తన తల్లి ఐదవ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో స్టేజి నిర్మాణం కోసం తనతోపాటు..తమ కుటుంబ సభ్యులు నాలుగు లక్షల రూపాయలు ఇవ్వడానికి ముందుకొచ్చారని.. వీలైనంత తొందరలో ఆ పనులు పూర్తి చేసి తమ తల్లిదండ్రులైన కీర్తిశేషులు పొగాకు బసమ్మ,పొగాకు జంబులింగం గారి పేరట ఆ స్టేజిని పాఠశాలకు అప్పచెబుతామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హులైన ట్రైనింగ్ పూర్తి చేసిన  ఉపాధ్యాయులు ఉంటారని.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిణి విశ్వేశ్వర్ గారు  మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ పీజే బాబు, పొగాకు రజనీకాంత్, పొగాకు వీరేంద్రతో పాటు.. బాలుర, బాలికల ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయ బృందం..బిఆర్ ఎస్ నాయకులు లక్ష్మన్న గారి రవీందర్ రెడ్డి, నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల జూన్ 18(విజన్ ఆంధ్ర బ్యూరో) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం గట్టు మండలంలోని ముసల్మాందొడ్డి రిజర్వ్ ఫారెస్ట్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఎన్‌సీసీ క్యాడెట్లు మరియు స్థానిక ప్రజలు కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అడవుల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అడవులు పెరిగితేనే వర్షాలు సమృద్ధిగా కురిసి అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ ముషాహిదా బేగం, ఎంపీడీవో చెన్నయ్య, సర్పంచ్ సాకి దేవిడ్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్వేజ్ అహ్మద్, డీఆర్ఓ జకీరుద్దీన్, సుమలత, ఎఫ్ఎస్ఓ ప్రసూన, మన్యమయ్య, ఎఫ్‌బీఓ శ్వేత, సిబ్బంది ఖలీల్ అహ్మద్, మహిళా సంఘాల సభ్యులు, ఎన్‌సీసీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

పెబ్బేరు, జూన్ 18 ( విజన్ ఆంధ్ర ) : పెబ్బేరు లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో విద్యార్థులకు గురువారం పాఠ్యపుస్తకాలను మోస పుస్తకాలను నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెబ్బేరు మున్సిపాలిటీ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాస్థాయిలో అత్యున్నత ఫలితాలను సాధిస్తున్న పెబ్బేరు మోడల్ స్కూల్ ఉ జూనియర్ కళాశాల అధ్యాపకులను వెన్నంటి నడిపిస్తున్న ప్రిన్సిపాల్ ను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా స్కూల్లో ప్రిన్సిపాల్ ప్రస్తావించిన మౌలిక వసతుల సదుపాయానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేశ్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ కు ధీటుగా జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు సాధిస్తున్న మోడల్ స్కూల్ ఉ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పన కోసం స్థానిక నాయకులు కృషి చేయాలని పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి ప్రమోదినీ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి 12వ వార్డు కౌన్సిలర్ సౌజన్యా దిలీప్ రెడ్డి ఏ ఏ పి సి చైర్మన్ అక్కల జ్యోతి మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

పెబ్బేరు, జూన్ 18( విజన్ ఆంధ్ర ) : పెబ్బేరు మండలం లో గురువారం సుడిగాలి పర్యటన చేసిన వనపర్తి జిల్లా వ్యవసాయ అధికారి ఆవుల ఆంజనేయులు, పెబ్బేరు మండలంలోని విత్తన మరియు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. మన గ్రోమోర్ సెంటర్, రవిరాజ ఫెర్టిలైజర్స్, అగ్రోస్ సేవా కేంద్రం, మహేష్ ట్రేడర్స్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి, కింది విధంగా కఠినమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు అడిగిన విత్తనాలను అందించాలి మరియు ఖచ్చితంగా బిల్లులను జారీ చేయాలి.బిల్లుల్లో కస్టమర్/రైతు యొక్క ఫోన్ నంబర్ మరియు సంతకం ఖచ్చితంగా ఉండాలి.ధరలతో కూడిన స్టాక్ బోర్డులను ప్రదర్శించడం తప్పనిసరి. ఈ విషయంలో ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా, కఠినమైన చర్యలు తీసుకోబడతాయి.

# కల్వకుర్తి నియోజకవర్గం లో ఘనంగా ప్రారంభమైన ఉప్పల ఆశ్రమ పాఠశాల

## - అనాథలను అగ్రస్థానంలో చూడడమే నా లక్ష్యం

## - ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి జూన్ 18 (విజన్ ఆంధ్ర): కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి ఎక్స్ రోడ్డు సమీపంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించిన ఉప్పల ఆశ్రమ పాఠశాల గురువారం ఘనంగా ప్రారంభమైంది. తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థినులు, ఆదరణ అవసరమైన బాలికలకు ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, మాజీ మిషన్ భగీరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "అనాథలను అగ్రస్థానంలో చూడడమే నా లక్ష్యం. విద్య ద్వారా వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేశాం" అని అన్నారు. పాఠశాలలో 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఇంగ్లీష్ మాధ్యమంలో ఉచిత విద్య, హాస్టల్ సౌకర్యం, కుటుంబ వాతావరణంలో బోధన అందించనున్నట్లు తెలిపారు. "ఇది ఒక ఇల్లు.. ఇది ఒక ఆశ్రయం.. ఇది ఒక భద్రమైన భవిష్యత్తు" అనే భావనతో ఈ విద్యాసంస్థను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆర్ఎస్ బ్రదర్స్ చైర్మన్ రాజమౌళి రూ.1 కోటి విరాళం అందించారని, ఆ మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా ఉంచి వచ్చే వడ్డీని మాత్రమే ఆశ్రమ నిర్వహణకు వినియోగిస్తామని ఉప్పల వెంకటేష్ వెల్లడించారు. అంతేకాకుండా, గతంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చదువుకున్న విద్యార్థులు కూడా ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములై సహాయ సహకారాలు




అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షుడు దాచేపల్లి శ్రీనివాసులు, గంధం ప్రసాద్ మాట్లాడుతూ, నిరుపేదలు, అనాథల భవిష్యత్తుకు విద్యే మార్గమని, అన్ని దానాల్లో విద్యాదానం గొప్పదని అన్నారు. ఉప్పల వెంకటేష్ సమాజ సేవ, దాతృత్వాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ నాయకులు, విద్యార్థినుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశ్రమ పాఠశాల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## కల్వకుర్తిలో విషాదం..

# విషం సేవించిన బాలుడు చికిత్స పొందుతూ మృతి

## - భార్యపై భర్త ఫిర్యాదు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

కల్వకుర్తి జూన్ 18 (విజన్ ఆంధ్ర): కల్వకుర్తి పరిధిలో విషం సేవించి చికిత్స పొందుతున్న రెండేళ్ల బాలుడు మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కల్వకుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కల్వకుర్తి ఎస్సై కురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. చిక్కుడు శ్రీను అనే వ్యక్తి 2020లో కోట్ర గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రసన్నను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు రిత్విక్ (2) ఉన్నారు. దంపతుల మధ్య తరచూ కుటుంబ కలహాలు జరుగుతుండేవని ఫిర్యాదుదారు పేర్కొన్నారు.

ఇప్పటికే డిసెంబర్ 2024లో లక్ష్మీ ప్రసన్న తన చిన్న కుమార్తెకు, కుమారుడు రిత్విక్‌కు టాయిలెట్ క్లీనింగ్ యాసిడ్ తాగించిందని, అప్పట్లో వారిని హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు శ్రీను తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 30న లక్ష్మీ ప్రసన్న తన పుట్టింటి అయిన కోట్ర గ్రామానికి వెళ్లినట్లు తెలిపాడు. ఈ నెల 14వ తేదీన సాయంత్రం సుమారు 5:22 గంటల సమయంలో తన తల్లి తరపు బంధువుల పిల్లలతో జరిగిన గొడవ అనంతరం లక్ష్మీ ప్రసన్న, ఆమె తల్లి, రిత్విక్ కలిసి పురుగుల మందు సేవించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ముగ్గురిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, ఇద్దరు మహిళలు ప్రస్తుతం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రిత్విక్‌ను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ జూన్ 17న ఉదయం సుమారు 9 గంటలకు మృతి చెందినట్లు తెలిపారు. బాలుడి తండ్రి చిక్కుడు శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుడి తల్లి లక్ష్మీ ప్రసన్నపై కేసు నమోదు చేసి, ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కల్వకుర్తి ఎస్సై కురుమూర్తి తెలిపారు.

# ఆదివాసీలపై దాడులను ఖండిస్తున్నాం: గోడం గణేష్

ఆదిలాబాద్, జూన్ 18 (విజన్ ఆంధ్ర): కడెం మండలంలోని గొందుగూడెం గ్రామంలోని ఆదివాసీ మహిళలు, ఆదివాసులపై అటవీ శాఖ అధికారులు జరిపిన దాడులు అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని ఆదివాసీ పోరాట హక్కుల తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొమరం భీం కాలనీలో ఆదివాసీ నాయకులతో సమావేశమై ఆయన మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా, గొందుగూడెం, మైసంపేట్ గ్రామాల ఆదివాసీల మధ్య విభేదాలు సృష్టిస్తూ, ఒకరిపై ఒకరు ద్వేషించుకునే పరిస్థితిని కల్పిస్తున్నారని ఆరోపించారు. నిన్న బలవంతంగా భూములకు హద్దులు వేయడం, ఆదివాసీ మహిళలు, ఆదివాసీలపై దాడులు చేయడం, అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలని పేర్కొన్నారు. అరెస్టు చేసిన ఆదివాసీలను భేషరతుగా విడుదల చేసి అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# నేడు మున్సిపాలిటీ పరిధిలో పర్యటించనున్న ఎం ఎల్ ఎ..

కొత్తకోట, జూన్ 18 (విజన్ ఆంధ్ర) : దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి నేడు (19-06-2026) ఉదయం కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. మొదటగా మదనాపురం రోడ్డునందు గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న వనమహోత్సవం మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటనున్నారు. అనంతరం కొత్తకోటలోని బిపిఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మరియు మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చీరలు, మొక్కలను పంపిణీ చేయనున్నారు. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు, మహిళలు మరియు లబ్ధిదారులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కొత్తకోట మున్సిపాలిటీ కమిషనర్ ఏ సైదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# చర్ల ఏజెన్సీలో హోరెత్తిన ఆదివాసీ చైతన్య యాత్ర

## గూడేగూడేనా యువనేతల పర్యటన

చర్ల, జూన్ 18 (విజన్ ఆంధ్ర) : మన చట్టాలు-మన హక్కులు నినాదంతో చర్ల మండలంలో ఆదివాసీ యువ నాయకులు చేపట్టిన ప్రచారం గిరిజన ప్రాంతాల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతోంది. ఆదివాసీల ఉనికిని, హక్కులను కాపాడుకోవడమే లక్ష్యంగా పూనెం వరప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ 'సుడిగాలి పర్యటన' స్థానికంగా చర్చనీయాంశమైంది.

**ప్రతి ఇంటి నుంచి ఒక ఉద్యమకారుడు**

గ్రామగ్రామానా పర్యటిస్తున్న పూనెం వరప్రసాద్, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, చట్టాలపై అవగాహన లేకపోవడమే మన వెనుకబాటుతనానికి కారణం ప్రతి గూడెం నుంచి, ప్రతి ఇల్లు నుంచి ఒక ఉద్యమకారుడు పుట్టుకురావాలి అని పిలుపునిచ్చారు

**ప్రభుత్వ తీరుపై ఆగ్రహం**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు రక్షణగా ఎన్నో చట్టాలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కుతోందని విమర్శించారు,ముఖ్యంగా ఆదివాసీ మహిళలపై జరుగుతున్న అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా



ఖండించారు. ఆదివాసీల పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్షను ఎండగట్టారు, జూన్ 21న కీలక సదస్సు రాబోయే జూన్ 21న నిర్వహించనున్న ఆదివాసీ హక్కులు చట్టాల అవగాహన సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన ప్రజలను కోరారు,

ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు తుర్రం రవి (ఆర్.కొత్తగూడెం), తెల్లం లక్ష్మణ్ (కలివేరు), సింగయ్య (భోధనెల్లి), శ్యామల తిరుపతి (కుర్నాపల్లి), కణితి రామకృష్ణ (పేదిపల్లి)తో పాటు శ్యామల తరుణ్, పూనెం రవికిరణ్, ఇర్ప అరుణ్, ఇర్ప సాయి, కోరం వేణు, తాటి శ్రీను, మడప అనిల్ తదితర యువ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రుద్రారం గ్రామంలో పూరి గుడిసెలను పరిశీలించిన హౌసింగ్ పీడీ మాణిక్యం

చిన్న శంకరంపేట (విజన్ ఆంధ్ర) జూన్ 18 : మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి సర్పంచ్ ఆకుల సంతోష నవీన్ కుమార్ ఈరోజు మెదక్ హౌసింగ్ పేడిని పిలిపించి గ్రామంలో పర్యటించడం జరిగింది నిరుపేద కుటుంబాలైన పూరి గుడిసెల్లో నివసిస్తున్న గుడిసెలను చూపించి ముందుగా వీరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావాలని మెదక్ పీడీని కోరగా తప్పకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారని తెలిపారు వీరి వెంట గ్రామ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ఉన్నారు



## వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన గోపాల్ రెడ్డి

చిన్న శంకరం పేట ( విజన్ ఆంధ్ర) జూన్ 18: మండల పరిధిలోని జంగరాయి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గోపాల్ రెడ్డి ప్రతి ఒక్కరు ఇంటికి నాలుగు మొక్కలు చొప్పున నాటాలని వార్డు సభ్యులకు సూచించారు గ్రామంలో పచ్చని వాతావరణం తీసుకురావాలంటే కాలుష్యాన్ని నివారించాలంటే రేపటి పిల్లల భవిష్యత్తుకు ఆక్సిజన్ అందే విధంగా చూడాలంటే గ్రామంలో ప్రతి ఒక్కరు ఇంటి చుట్టూ నాలుగు నుంచి ఐదు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సందర్భంగా వారు ఒక ప్రకట్లో తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి శైలజ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## చేయూత పెన్షన్ లబ్ధిదారులకు 22వ తేదీలోపు లైవ్ అథెంటికేషన్ తప్పనిసరి ఎంపీడీఓ



పినపాక, జూన్18 (విజన్ ఆంధ్ర):పినపాక మండలంలో చేయూత పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు ఈ నెల 22వ తేదీలోపు తప్పనిసరిగా లైవ్ అథెంటికేషన్ పూర్తి చేయాలని ఎంపీడీవో సంకీర్త్ సూచించారు. గడువులోపు ప్రక్రియ పూర్తి చేయని వారి పెన్షన్ నిలిచిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. లబ్ధిదారులు వెంటనే తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి లైవ్ అథెంటికేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు. పెన్షన్ కొనసాగాలంటే ఈ ప్రక్రియ తప్పనిసరి అని తెలిపారు.

## సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి

### -మున్సిపల్ చైర్మన్ బండారి అనూష

ఆదిలాబాద్, జూన్ 18 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు జిల్లా మున్సిపాలిటీ యంత్రాంగం పనిచేస్తుందని మున్సిపల్ చైర్మన్ బండారి అనూష అన్నారు. పట్టణంలోని పలు కాలనీలలో అభివృద్ధి పనులకు వార్డ్ కౌన్సిలర్లతో కలిసి గురువారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనూష మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన ఫ్లడ్ నిధుల ద్వారా రూ.1.10 కోట్ల వ్యయంతో కల్వర్టులు, ప్యాచ్‌వర్క్‌లు, ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. రూ.10 లక్షల మున్సిపల్ నిధులతో కొనుగోలు చేసిన రోడ్డు క్రాసింగ్ సిమెంట్ పైపుల నిర్మాణాలు పట్టణంలో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ అనూష పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీష్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎనగంటి ప్రకాష్, వైస్ చైర్మన్ రోహిత్, స్వాతి మంగేష్ , సలీం మున్సిపల్ కౌన్సిలర్లు జిశాన్ , అర్బాజ్, ఏఈ కిరణ్, నితిన్, డీఈ సందీప్, ఈఈ అరుణ్ కుమార్ అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలు పాటించని హోటల్లు

- అల్పాహారాల్లో ఈగలు బొద్దింకలు
- మామూళ్ల మత్తులో అధికారులు





మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 16,(విజన్ ఆంధ్ర ) : జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి హోటల్లు నాణ్యత ప్రమాణాలను పాటిస్తలేవనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హోటల్లలో పరిశుభ్రంగా ఉండకపోవడం భోజనం ప్రియులకు చేదు అనుభవాలు కలుగుతున్నాయి. హోటళ్ళలో పర్యవేక్షించాల్సిన ఆహార భద్రత అధికారులు మామూళ్ల మత్తులో తూలుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రంలో అనేక హోటల్లలో ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు పాటించని దుస్థితి నెలకొంటుంది.పలుమార్లు పలు హోటల్లలో బొద్దింకలు, బల్లులు, ఈగలు వచ్చిన సందర్భాలు ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి. సోమవారం రాత్రి జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు చౌరస్తా సమీపంలో ఉన్న హోటల్లో బోండా బజ్జీల్లో ఈగలు రావడం తో ఆ కస్టమర్ ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ విషయంపై హోటల్ యజమానిని విజన్ ఆంధ్ర సంప్రదించగా అప్పుడప్పుడు మామూలుగా వస్తుంటాయని, వాటన్నిటిని పట్టించుకోవద్దని సమర్ధించుకోవడం సోషనీయం.మరోసారి రాకుండా చూసుకుంటామని కస్టమర్కు ఎదురు జవాబు ఇచ్చారు. దీంతో హోటల్ యజమానుల నిర్వాకం, అధికారుల పర్యవేక్షణ వెరసి మామూళ్ళ మత్తులో తూలుతున్నారనే ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పలు హోటళ్లపై నాణ్యత ప్రమాణాలు పాటించని వాటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### నాణ్యత పాటించని హోటల్లపై దృష్టి సారిస్తాం

ఆహార తనిఖీ అధికారి మహేష్ మంచిర్యాల పట్టణంలోని హోటల్ల నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామని ఆహార తనిఖీ అధికారి మహేష్ అన్నారు. నెలకోసారి పర్యవేక్షణ ఉంటుందని, ఇప్పుడు ప్రతిదీ ఆన్లైన్లోనే ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి హోటల్ కు వెళ్లి హెచ్చరిస్తామని, అయిన నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చట్ట రీత్యా చర్యలుంటాయిన్నారు.



ఫుడ్ ఇన్స్పెక్టర్ మహేష్